## నవనీత కృష్ణాలంకారంలో
# జగదభి రాముని ముగ్ధ మనోహర రూపం

17
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
21 ఆదివారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08

ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శనివారం ఉదయం టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నవనీత కృష్ణ అలంకారంలో జగదభిరాముని గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కోదండరామస్వామిని నూతన వస్త్రాలతో, వివిధ రకాల కనక, భూషణ పుష్పమాలికలతో నవనీత కృష్ణ అలంకారంలో అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్ది పల్లకిపై ఆసీనులను గావించి ఒంటిమిట్ట పురవీధుల్లో 4లో






**ప్రస్తుతం రాష్ట్రంలో వేసవి వేడితో పాటు ఎన్నికల వేడి కూడా రోజురోజుకు పెరుగుతుంది. అయితే వేసవి వేడి తో ప్రజలకు వడదెబ్బ తగిలినట్టు రాజంపేట వైసిపికి మాత్రం 2 సార్లు వరుసగా గెలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి దెబ్బ వడదెబ్బ కంటే ఎక్కువ ప్రమాదకరంగా కనిపిస్తుంది. నిన్న మొన్నటి వరకు ఆపసోపాలు పడుతున్న టిడిపికి ఒక్కసారి మేడా సైన్యం కలవడంతో ఎక్కడలేని జోష్ లో రాజంపేట టిడిపి కనిపిస్తోంది.**

## మేడా మౌనమే వైసీపీకి ప్రమాదమా? టిడిపిలోకి వరసపెడుతున్న మేడా అనుచరులు
## ఎన్నికల ప్రచారాన్ని పట్టించుకోని మల్లికార్జున రెడ్డి - పనిచేయని బుజ్జగింపులు - రంగంలోకి దిగిన అధిష్టానం

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: మేడా మల్లికార్జున్ రెడ్డి ఈ పేరు రాజంపేట ప్రజలకు సుపరిచితం. ఎందుకంటే ఒకసారి టిడిపి తరపున ఎమ్మెల్యేగా గెలిచి, మరోసారి వైసీపీ ఎమ్మెల్యేగా విజయం సాధించి రెండుసార్లు వరుస విజయాలు పొందినా 2024 ఎన్నికల్లో మాత్రం టికెట్ తగ్గించుకోలేకపోవడంతో ప్రస్తుతం వైసీపీకి దూరంగా మౌనంగా ఉన్న రాజంపేట ఎమ్మెల్యే. అందరూ ముద్దుగా మేడా మల్లన్న అంటూ పిలుస్తూ ఉంటారు. అయితే 2024లో టికెట్ దక్కకపోవడంతో ప్రస్తుత వైసిపి ప్రచారానికి, నియోజవర్గానికి దూరంగా ఉన్న ఆయన వైసీపీకి మాత్రం మౌనం ఎంత ప్రమాదమో తెలిసేలా చేస్తున్నారు. మేడా మల్లికార్జున్ రెడ్డి మౌనంగా ఉండటంతో ఆయన అనుచరులు పెద్ద ఎత్తున వైసీపీని వీడి టిడిపిలో చేరుతుండడంతో నిన్న మొన్నటి వరకు ఇబ్బందులు పడుతూ వచ్చిన టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తుంది. కొన్ని రోజుల క్రితం వరకు టిడిపిలో ఉన్న గ్రూపుల గోలతో ఆఖరి నిమిషంలో టికెట్ దక్కించుకున్న సుగవాసి బాలసుబ్రమణ్యం ఈ పరిణామాలను బాగానే కలిసి వస్తున్నాయి. అయితే మేడా అనుచరుల తిరుగుబాటుతో నిన్న మొన్నటి వరకు తిరుగు లేదనుకున్న వైసీపీ ప్రస్తుతం చెమటోడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు చర్చించుకుంటున్నారు. మరి వేసవిలో వడదెబ్బ లాగా వైసీపీకి మేడా దెబ్బ బాగానే తగిలే అవకాశాలు ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.

**భారీ ఎత్తున టిడిపిలో చేరికలు**

రాజంపేట ప్రస్తుత ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అనుచరులు పెద్ద ఎత్తున టిడిపిలో చేరిపోతుండడంతో వైకాపాలు ఆందోళన మొదలవగా, టిడిపిలో మాత్రం ఫుల్ కాన్ఫిడెన్స్ కనిపిస్తుంది. సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట మండలాలలో జోరుగా మేడా అనుచరులు టిడిపి కండువా కప్పుకున్నారు. రోజురోజుకు ఈ వలసలు ఎక్కువ అవుతుండడంతో దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు వైకాపా అధిష్టానం రాజంపేట పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు సమాచారం. మరి చూడాలి మేడా మౌనం వైసీపీకి ఏమాత్రం నష్టం కలిగిస్తుందో..

**టిడిపిలో ఫుల్ జోష్**

వరుస చేరికలు,నాయకుల మద్దతుతో టిడిపి లో ఫుల్ జోష్ కనిపిస్తుంది. టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం కు తోడుగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, టిడిపి నాయకులు 6 లో

## ఓ ప్రైవేటు ఆసుపత్రిలో దారుణం

**లిఫ్టు కూలి 9 మందికి గాయాలు**
**తూతూ మంత్రంగా క్షతగాత్రులకు వైద్యం**
**బాధితులను పరామర్శించిన రాముడు**




రాయచోటి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మదనపల్లి మార్గంలోని వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో శుక్రవారం రాత్రి దారుణం చోటుచేసుకుంది. వివరాల్లోనికి వెళితే వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలోని లిఫ్ట్‌కు సంబంధించిన వైర్లు తెగిపోవడంతో పైనుంచి ఒక్క సారిగా లిఫ్ట్ కిందకు వేగంగా వచ్చి పడింది. దీంతో అందులో ఉన్న తొమ్మిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రల 6లో

# సంక్షేమం కావాలంటే జగనన్న రావాలి

**మాయా కూటమి తో ఒరిగేదేమి లేదు - విభేదాలు విజయం కోసం పని చేయాలి**
**ఆత్మీయ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి..**

రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమం కొనసాగాలి, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలంటే జగనన్న మళ్ళీ రావాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలియజేశారు. శనివారం రైల్వే కోడూరు పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ లో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సమస్యలు అన్ని పక్కన పెట్టి మనమంతా కలిసి పనిచేయాలని, మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దే అని, దాదాపుగా అన్ని కుటుంబాలు వైసిపి ప్రభుత్వం ద్వారా లబ్ది పొందాయని, నాడు నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖలు మార్చడం అభివృద్ధి కాదా అని,పిల్లల విద్య కోసం దూర దృష్టితో సిఎం వైఎస్ జగన్ ఆలోచన చేశారన్నారు .రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేస్తున్నారని, ఇప్పటికే 53 వేల మంది సిబ్బందిని వైద్య రంగంలో నియమించారని, గ్రామ స్వరాజ్యం కోసం సచివాలయాలు, అర్బికేలు ఇవన్నీ అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గతంలో లాగా ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి జనాలకు లేదని, వైసిపి హయాంలో పాలన మన ఇంటి ముంగిటకు వచ్చిందని ,



టిడిపి పై ఇంకా ప్రజల్లో వ్యతిరేకత ఉందని , ప్రతి గ్రామంలో జన్మభూమి కమిటీలు వేసి, కావాల్సిన వారికి మాత్రమే పథకాలు అందించారని,సిఎం జగన్ కేవలం పేదరికాన్ని కొలమానంగా తీసుకుని పథకాలు అందించారని, లబ్దిదారులు కులం, మతం, పార్టీ చూడకుండా పథకాలు అందించారన్నారు.2014 లో 600 హామీలు ఇచ్చి చంద్రబాబు ఒక్కహామీ కూడా 4లో

## నామినేషన్ దాఖలు చేసిన కరుణాకర్ యాదవ్



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ జైభీంరావ్ పార్టీ తరపున కరుణాకర్ యాదవ్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ఎవరు ఏర్పాటు చేయని మ్యానిఫెస్టోను తమ పార్టీ రూపొందించిందని చెప్పారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీకు ఒకటి అర నామినేట్ పదవులు ఇచ్చారని ఆయన మండి పడ్డారు.ప్రొద్దుటూరు పట్టణాన్ని అగ్రకులాల్లో కొంతమందికి దత్తత ఇవ్వలేదని తెలిపారు. ప్రొద్దు టూరులో టీడీపీ, వైస్సార్సీపీ బహుజనులకు కనీసం ఎమ్మెల్యే టికెట్ కూడా కేటాయించకుండా అవమానిస్తుందని ఈ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. పూలే, అంబేద్కర్ కలలు కన్న సమాజం కోసం పోరాడుతామన్నారు.

## చంద్రబాబు సీఎం కావడం తథ్యం



గాలివీడు,:మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యం అని రాయచోటి టీడీపి అభ్యర్థి రాం ప్రసాద్ రెడ్డీ సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డీ పేర్కొన్నారు. శనివారం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించు కుని నూలివీడు ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో టీడీపి నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టి జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన పరిపాలన దక్ష్యుడు అయిన చంద్రబాబు మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకట నారాయణ రెడ్డి, రాష్ట్ర టీడీపి రైతు కార్యదర్శి వెంకట శివారెడ్డి, సర్పంచ్ పార్ధసారథి రెడ్డి, మాజీ ఎంపిటిసి పార్వతమ్మ, మాజీ సర్పంచులు జగన్నాథ రెడ్డి, మహమ్మద్ రియాజ్, భద్రప్ప, మహమ్మద్ రఫీ, టీడీపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, నాగేశ్వరావు పోలీసు రెడ్డెప్ప రెడ్డి, డాక్టర్ రామచంద్రారెడ్డి, మాజీ డీలర్ మిట్టపల్లి వెంకటరమణా రెడ్డి, కసిరెడ్డి వెంకట శివారెడ్డి, వీరరాఘువులు, ఈశ్వర రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మహ బూబ్ బాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలు



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు రాష్ట్రంలో అరాచక,చీకటి పాలనకు అంతమొందించి వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తున్న వైసీపీ నాయకులకు గద్దె దించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డి, కోడలు షమారెడ్డి అన్నారు. వారు పీలేరు పట్టణం మోడల్ కాలనీ ప్రశాంత్ నగర్ పలు ప్రాంతాల్లో కిషోర్ కుమార్ రెడ్డి గెలుపుకోసం ఇంటింటా తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం కొనసాగించారు. అనంతరం మహిళల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వారు చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలు పుతూ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర భవిషత్తు మార నుందని ఉచిత పథకాలకు అమ్ముడు పోకుండా అభివృద్ధిని ప్రశ్నిస్తే భవిషత్తు తరాలకు బాగుంటుందని, ప్రజల నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని వచ్చే నెల13న ఓటు హక్కుతో రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే అధికారం ప్రజలకే ఉందని అన్నారు.

## 22న చంద్రశేఖర్ రెడ్డి నామినేషన్



బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంఎన్ చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ఉదయం 11.30 గంటలకు తంబళ్లపల్లె తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. శనివారం తంబళ్లపల్లి కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ బీఫాంను ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి శుక్రవారం అందజేసినట్లు తెలిపారు. సోమవారం ఉదయం పెద్దతిప్ప సముద్రం మండలం నుంచి తంబళ్లపల్లెకు ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లె నియోజకవర్గం ఆరు మండలాల్లోని కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు, పార్టీ అభిమానులు, తరలి రావాలని పిలుపునిచ్చారు.

## ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించాలి

### టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని గద్దెదించాలని టిడిపి వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అలవలపాడు గ్రామంలో ఆయన కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత ఆధ్వర్యంలో రూపొందిన కూటమి ఎన్నికల మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు హయాంలో సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేయడంతో పాటు వివిధ రంగాల్లో పురోగతి సాధించినట్లు వెల్లడిం చారు. రానున్న ఎన్నికల్లో కూటమి పార్టీని ఆదరించి, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపి అభ్యర్థిగా భూపేష్ రెడ్డి నిలబడ్డారని, అఖండ మెజార్టీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవి తేజరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్టి, మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వలి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, సీనియర్ నాయకులు ఎస్పీ జయరామిరెడ్డి, ఎన్‌ఎస్ దర్బార్, శేషారెడ్డి, రమణారెడ్డి, రాఘవరెడ్డి, గోపాల్ రెడ్డి, శివారెడ్డి, మారుతి ప్రసాద్, నారాయణ రెడ్డి, జయ భారత్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు వైసీపీలో చేరిక



బద్వేలు మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, కడప పార్లమెంట్, బద్వేలు అసెంబ్లీ వైసిపి అభ్యర్థులు వైఎస్ అవినాష్ రెడ్డి, డాక్టర్ సుధ సమక్షంలో పలువురు వైసీపీలో చేరారు. శనివారం పట్టణంలో వివిధ ప్రాంతాలలో నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో వీరంతా వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. 13వ వార్డు టిడిపి అనుబంధ కౌన్సిలర్ మహ్మద్ హసన్ తన అనుచరులతో వైసీపీలా చేరగా, 24వ వార్డు మాజీ కౌన్సిలర్ తుమ్మిశెట్టి వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో 34కుటుంబాలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కడప పార్లమెంట్ వైసిపి అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా డి.సి. గోవిం దరెడ్డి, అవినాష్ రెడ్డి, డాక్టర్ సుధ మాట్లాడుతు అవినీతి రహిత పరిపాలన, గడప వద్దకే సంక్షేమం తీసుకువచ్చిన ఘనత కేవలం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.కార్యక్రమంలో వైసిపి యువ నాయకుడు ఆదిత్యారెడ్డి, నియోజవర్గ వైసిపి ఎన్నికల పరిశీలకులు నిమ్మ కాయల సుధాకర్ రెడ్డి, బూత్ కన్వీనర్లు నియోజకవర్గ సమన్వయకర్త రమణా రెడ్డి, కుడా చైర్మన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటసాయికృష్ణ, గోపాల స్వామి, వైసిపి మున్సిపల్ కన్వీనర్ ఈ.వై.యద్దారెడ్డి వైసిపి మున్సిపల్ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి,మైనార్టీ నాయకులు అల్లాబక్ష్, సరిటాల మౌలాలి, కౌన్సిలర్లు, డైరెక్టర్లు, చైర్మన్లు, పార్టీ క్రియాశీలక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎల్‌కు కృతజ్ఞతలు తెలిపిన పుట్టా



ఖాజీపేట మేజర్ న్యూస్: ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర వేస్తూ సుదీర్ఘ రాజకీయ అనుభవం గల మాజీ మంత్రి డాక్టర్ డి ఎల్ రవీంద్రా రెడ్డి త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించినందుకు మైదుకూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం మాజీ మంత్రి డిఎల్ రవీంద్రా రెడ్డిని ఖాజిపేటలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువా కప్పి పుష్ప గుచ్చం అంద జేసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ డిఎల్ రవీంద్రారెడ్డి మైదుకూరు నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా నియోజకవర్గ అభివృద్ధికి పుట్టా సుధాకర్ యాదవ్ నాయకత్వమే మేలని తనను గుర్తించి బాహాటంగానే తనకు మద్దతు తెలుపుతూ తన వర్గం నాయకులకు కార్యకర్తలకు పిలుపునివ్వడం వారందరిని నా గెలుపు కోసం కృషి చేయవలసిందిగా సూచించడం నాకు ఏంతో సంతోషంగా వుందని తెలిపారు. దీంతో నా గెలుపు దాదాపు ఖరారు అయినట్లుగానే భావిస్తు న్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మైదుకూరు, ఖాజీపేట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## దాడులు చేసే నీచ సంస్కృతి తెలుగుదేశం పార్టీది కాదు

### ఉమ్మడి పార్టీల అభ్యర్థి దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : దాడులు,దౌర్జన్యాలు చేసే నీచ సంస్కృతి తెలుగు దేశం పార్టీది కాదని తంబళ్లపల్లి ఘటనలో అసలు దోషులను కఠినంగా శిక్షించాలని తంబళ్లపల్లి నియో జకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి దాసిరిపల్లి జయచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మదనపల్లి డిఎస్పీ ప్రసాద్ రెడ్డిని ఆపార్టీ నాయకులతో కలిసి తంబళ్లపల్లెలో జరిగిన ఘటన వాస్తవ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పార్టీల అభ్యర్థిగా తాను శుక్రవారం నామినేషన్ వేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి మూడు పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావడంతో తంబళ్లపల్లి కిక్కిరిసిందన్నారు.కార్యకర్తలను అదుపు చేసే క్రమంలో పోలీసులు ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు విసిరారని, దీంతో ట్రైనీ డిఎస్పితోపాటు పోలీసులకు గాయాలు కావడం దురదృష్టకరమన్నారు. ఇది చేసింది ముమ్మాటికి వైసిపి కార్యకర్తలేనని ఆయన స్పష్టం చేశారు.తంబళ్లపల్లిలో తెలుగుదేశం పార్టీకి వచ్చిన ప్రజాదరణను చూసి ఓర్చుకోలేకనే వైసిపి నాయకులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారన్నారు. దీంతో పోలీసులు తెలుగుదేశం కార్యకర్తలని కొట్టడం జరిగిందన్నారు. ఒక పార్టీకి చెందిన వ్యక్తి నామినేషన్ వేసి సమయంలో మరో పార్టీకి చెందిన వాహనం అక్కడ ఉండడానికి పోలీసులు ఎలా అనుమతిచ్చారని ప్రశ్నించారు. వైకాపా తాటాకు చప్పులకు భయపడే ప్రసక్తేలేదని, టిడిపి నాయకులు కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.అనంతరం నియోజకవర్గం పరిశీలకులు సీడ్ మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ తంబళ్ల పల్లె నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందనే అక్కసుతో వైసిపి నాయ కులు రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న పోలీసుల వ్యవహార శైలి తమకు ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. అక్కడ పిఎల్‌ఆర్ వాహనం ఉన్న పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడం, తిరిగి మా కార్యకర్తలపైనే కేసులు పెట్టడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పి.ఆర్.వెంకట శివ,మోహన్ రెడ్డి,సోముశేఖర్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దైవ సేవకులు టిడిపి చేసిన మంచిని గమనించాలి

### క్రైస్తవ సోదరుల ఆత్మీయ సమావేశంలో వరద, భూపేష్



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ టిడిపి హయాంలో జరిగిన మంచిని దైవ సేవకులు ప్రజలకు గమనించాలని కడప పార్లమెంటరీ టిడిపి అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డి కోరారు. శనివారం స్థానిక తిమ్మయ్య కళ్యాణ మండపంలో దైవసహాయకులతో టిడిపి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాం లో ఏవిధంగా క్రైస్తవ సోదరులకు ఏయే పథకాల ద్వారా సహాయం చేశారని గుర్తు చేసుకోవాలని, ఆ పథకాలన్నీ కొనసాగాలంటే టిడిపిని తిరిగి గెలిపించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు సారథ్యంలోనే సాధ్యమన్నారు. ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి రాచరిక పాలనతో విసిగి పోయిన ప్రజలు తిరిగి వరద రాజులరెడ్డి ని కోరుకుంటున్నారని వివరించారు. రానున్న ఎన్నికలలో టిడిపి ఎంపీ అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా నంద్యాల వరదరాజులరెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం వరదరాజులరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ప్రశాంత వాతావరణం కావాలని కోరుకుంటున్న ప్రజలు తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా సర్వేల ద్వారా కోరుకుంటున్నారని వివరించారు. చంద్రబాబు 14 సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధిని గమనించాలని కోరారు. కార్యక్రమం లో టిడిపి నాయకులు, దైవ సేవకులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## టిడిపిని ముస్లిం మైనార్టీలు ఆదరించండి : వరద

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీని ముస్లిం, మైనార్టీలు ఆదరించాలని, ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న ముస్లిం, మైనార్టీలు కీలకం అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పీఎన్‌ఆర్ ఫంక్షన్హాల్లో ముస్లిం, మైనార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ పాలనలో ముస్లిం సమాజం మోసానికి దగాకు గురైందని, రాజ్యాంగ స్ఫూర్తిని అనుగుణంగా దేశ సార్వభౌమత్వం, భద్రతను కాపాడుతూ, దేశ ప్రతిష్ఠదను అనుమడింపచేసి లౌకిక విధానంలో మత సామరస్యం శాంతియుత సోదర భావంతో కూడుకున్న కులాలకు, మతాలకు అతీతంగా సమసమాజం స్థాపించడమే తెలుగుదేవం పార్టీ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఎన్‌ఎం బాషా, కౌన్సిలర్లు మహమ్మద్ గౌస్, మునీర్, బేపారి జాకీర్ అహ్మద్, ఖలీల్ , పెద్దఎత్తున ముస్లిం, మైనార్టీ యువత పాల్గొన్నారు.

## టీడీపీలో 40 కుటుంబాలు చేరిక



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ చంద్రబాబు అభివృద్ధి చూసి పార్టీలో చేరికలు.. ఆనందకరమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శనివారం గోపవరం పంచాయితీ కాల్వకట్టలో వైసీపీ నుండి మేకల ఆదినారాయణ యాదవ్, మాజీ ఎంపిటీసి నాగలక్షుమ్మ, వారి అనుచరులు 40 కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలను వరదరాజుల రెడ్డి, నాయకులు కొండారెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్ కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రొద్దుటూరు నుండి చంద్రబాబు నాయుడు తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రొద్దుటూరు ప్రజల అభీష్టం మేరకు ఎంపిక చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధి జరిగాయని వివరించారు. కావున ప్రజలు రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ గా భూపేష్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచి శివ చంద్రారెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, నాయకులు పొట్టు లక్ష్మిరెడ్డి, బిసి నాయకులు బొర్రా రామాంజనేయులు, ఆవులరాజ, కామిశెట్టి బాబు, పగిడాల దస్తగిరి, చల్లా రాజ గోపాల్త యాదవ్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం కేంద్రంలోని చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి వైయస్సార్ సర్కిల్ వరకు విద్యార్థులు మండలంలోని ఉన్నతాధికారులు కలిసి రాలి నిర్వహించారు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇది మన రాజ్యాంగం కల్పించిన మన హక్కు అని తాసిల్దార్ జ్ఞానేశ్వరి అన్నారు. ఓటు హక్కు మన జన్మ హక్కు అని ఓటు పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చిట్వేలి మండలం ఎంఈఓ కోదండ నాయుడు వెల్లడించారు. ఈ సందర్భంగా చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ఆ గ్రామంలోని పురవీధులలో ఓటుపై అవగాహన కల్పించారు. మానవ హారంగా మారి ప్రజలకు ఓటు హక్కు మన జన్మ హక్కు అంటూ నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు పురుషోత్తం రెడ్డి తాసిల్దార్ శిరీష ఎంపీడీవో రంగారావు ఐసిటిసి ప్రాజెక్ట్ అధికారి రాజేశ్వరి ఎంఈఓ ఈశ్వరయ్య వీఆర్వోలు శ్రీరాములు సుధాకర్ హెల్పర్ అసిస్టెంట్ సుబ్రమణ్యం రెడ్డి అంగన్వాడి కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాచమల్లు సమక్షంలో భారీ చేరికలు



రాజుపాళెం,మేజర్ న్యూస్: తెలుగుదేశంనుంచి వైసీపీ పార్టీలో చేరిన వారికి తాను అండగా ఉండి వారి అభివృద్ధి కోసం పాటుపడతానని ప్రొదు టూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు శనివారం సాయంత్రం టంగుటూరులో తెలుగుదేశం పార్టీ నుంచి ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి అనుచరులు మండల కేంద్రమైన రాజుపాళెంలో న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డి ఆయన అనుచరులుఎమ్మెల్యే రాచమల్లు సమక్షంలో వైసీపీ పార్టీలో భారీగా చేరారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రాజారాంరెడ్డి ఉప ఎంపీపీ నారాయణ రెడ్డి మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి వైసీపీ యువ నాయకుడు ముడియం గౌతమ్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి గోనవెంకట సుబ్బారెడ్డి ఇంద్రసేనారెడ్డి జనార్ధన్‌రెడ్డి రామకృష్ణారెడ్డి జ్ఞానానందం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్నికలపై అంగన్వాడీలకు అవగాహన

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై అంగన్వాడీలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు మాట్లాడుతూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు తెలిపారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క ఓటరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు అనంతరం ప్రతిజ్ఞ చేశారు కేంద్రంలో సేవ్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల అవగాహనా కార్యక్రమును స్థానిక తహసీల్దారు వారి కార్యాలయం నుండి రిటర్నింగ్ అధికారి వారు, తహసీల్దారు వారు వారి సిబ్బంది, ఐసిడిఎస్, వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు

## టీడీపి నుండి వైసీపీలోకి ...



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని ఇస్లాంపురంలో టీడీపి నుంచి వైసీపీ లోకి చేరిన 30 కుటుం బాలు పులివెందుల పట్టణంలోని ఇస్లాం పురంలో శనివారం వైస్ చైర్మన్ మనోహర్‌రెడ్డి, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో చోటు తో పాటు 30 కుటుంబాలు వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీల నుంచి వైసీపీ పార్టీలోకి వలసలు మొదలయ్యాయని. ఈరోజు పులివెందుల పట్టణంలోని ఇస్లాంపురంలో 30 కుటుంబాలు టీడీపి నుంచి వైసీపీలో చేరడం శుభ పరిణామం అన్నారు. రానున్న రోజుల్లో ఈ వలసలు ఇంకా ఎక్కువై ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు గల్లంతవుతాయని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపిలోకి కరెంటు నర్సారెడ్డి చేరిక



బద్వేలు మేజర్ న్యూస్: నియోజకవర్గంలో వైసిపి అధికా రంలోకి వచ్చినప్పటి నుండి స్థానికంగా ఆ పార్టీ తరఫున చక్రం తిప్పుతున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి నర్సారెడ్డి తెలుగుదేశం తీర్థం పుచ్చు కోవడం స్థానికంగా సంచలనం సృష్టించింది అధికారంలో ఉన్నంతవరకు ఆ పార్టీ నియోజకవర్గ నేతల అనంతరం బద్వేలు పట్టణంలో అన్ని తానే వ్యవహరించిన నర్సారెడ్డి రాక తెలుగుదేశం పార్టీకి శుభ పరిణామ శనివారం సిద్ధవటం రోడ్డులోని రామాలయం వద్ద నుండి పలు వార్డులలో నిర్వహించిన విస్తృత ప్రచారంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా మంచి ప్రజాబలం కలిగి వైసిపి నేతగా పట్టణంలో గుర్తింపు కలిగిన నర్సారెడ్డి రాక తమ పార్టీకి ఎంతైనా దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగలరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ప్రజలు ఆశించిన అభివృద్ధి కంటే పన్నుల పేరుత వైసిపి ప్రభుత్వం చేసిన మొత్తం ఎక్కువ అని ఈ మోసాన్ని ఇప్పుడిప్పుడే ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బోవిల్ల యానాదరెడ్డి, బిజెపి నాయకుడు తిప్పులూరి రామ సుబ్బారెడ్డి, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ యాదవ్ తెలుగు మహిళ బద్వేల్ తాలూకా అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి తెలుగు దేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి....



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక సూపర్ బజార్, వెంకటేర శ్వర పేట 36 వ వార్డు నందు శనివారం టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డీ ఎన్నికలలో సందర్భంగా అయన సమక్షంలో సోమా తిరుమలయ్య ఆధ్వర్యంలో చేన్నా రంగా నాయకులు, బండి సుధాకర్, సోమా కొండయ్య, పల్లా సుబ్బయ్య, తిరుమలయ్య సోమా ఎస్పి, సోమా వినోద్, వినయ్, పోసా వేణు గోపాల్, వైసీపీని వీడి టీడీపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య, ఇ వి సుధాకర్‌రెడ్డి, సిని స్టార్ అంజి, దేవగుడి వేణు గోపాల్ పాల్గొన్నారు.

## అమాయకులపై కేసులు వద్దు

### ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి

మదనపల్లె మేజర్ న్యూస్ : పోలీసులు ఎన్నికల నిబంధనలు ఉల్లంగించా రని తంబళ్లపల్లె ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి తెలిపారు. మదనపల్లి డిఎస్పి ప్రసాద్ రెడ్డికి శనివారం జయచంద్రారెడ్డి ఉమ్మడి నేతలు సీడ్స్ మల్లికార్జున నాయుడుతో కలిసి ఫిర్యాదు చేశారు. పోలీసులపై రాళ్లు విసిరింది వైసీపీ వారే అనుమానం ఉందన్నారు. ఘర్షణ జరిగిన చోట వైసిపి వాహనం ఉండడం అనుమానాలకు తావిస్తోందన్నారు. టిడిపి శాంతియుతంగా నామినేషన్ వేయడానికివస్తే వైసిపివాల్లే రెచ్చగొట్టా రన్నారు. రెచ్చగొట్టి రాళ్లు విసిరిన వైసీపీ కార్యకర్తలను నాయకులను వదిలి టిడిపి వాళ్లపై లాఠీచార్జి జరిపి, తిరిగి వారి పైన కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. దీన్నిబట్టి చూస్తే అధికార పార్టీకి పోలీసులు కుమ్ముకాస్తు న్నారని తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలు

### నియామక పత్రాలు అందజేసిన పార్లమెంట్ అధ్యక్షులు



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా చంద్ర బాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. అనంతరం ఇటీవల పార్లమెంటు స్థాయిలో నియమితులైన పలువురికి నియామక పత్రాలు అందజేశారు. పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా మారోతు మల్లికార్జున, పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శిగా రాఘవ రాజు శివసాయి కుమార్ రాజు, పార్లమెంట్ కార్యదర్శిగా నాగా వెంకటరమణ, పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా సూర్య నారాయణరాజు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా జగన్ రాజు మాట్లాడుతూ చంద్రబాబు జన్మదిన వేడుక హాజరైన ప్రతి ఒక్కరు రాబోయే ఎన్నికల్లో కష్టపడి పనిచేసి ఆయనను ముఖ్యమంత్రి చేసుకోవాలని, వచ్చే సంవత్సరం ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరగాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట మండల అధ్యక్షులు గన్న సుబ్బ నరసయ్య నాయుడు, రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం నాయుడు, పుల్లంపేట మండల అధ్యక్షులు ఆరే సుధాకర్ నాయుడు, మల్లి మరోతూ రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి పరశురాంనాయుడు పాల్గొన్నారు.

## అట్లూరులో రితీష్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం



అట్లూరు, మేజర్ న్యూస్ రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం అట్లూరు మండలం లోని కొండూరు గ్రామ పంచాయతీ లో ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి టిడిపి మండల పార్టీ సీనియర్ నాయకులు నంద గోపాల్ రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యం లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా బద్వేల్ టిడిపి యువ నాయకుడు రితీష్ రెడ్డి , బద్వేల్ బిజెపి అభ్యర్థి బొజ్జ రోషన్న లు హాజరయ్యారు. మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు, జనసేన నాయకులు కార్యకర్తలు ఆత్మీయ సమా వేశానికి భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా యువ నాయకుడు రితీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడటంతో ప్రతి ఒక్క కార్యకర్త నిబద్ధత పనిచేయాలని ప్రతి ఒక్క ఇంటి దగ్గరికి వెళ్లి ప్రజలతో మమేకమై వారికి మేనిఫెస్టోలో ఉన్నసూపర్ 6 పథకాలను వివరిం చి వారికి భరోసా కల్పించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటి కప్పుడు ప్రజలకు వివరించాలన్నారు. ఏమరపాటుకు గురికాకుండా వ్యూహా త్మకంగా అడుగులు వేసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు బద్వేల్ బిజెపి అభ్యర్థి బొజ్జ రోసన్నను అత్యధిక మెజార్టీతో ఓటు వేసి, అందరితో వేపించి గెలిపించాలని ఉన్నారు అనంతరం నారా చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం కొండూరు గ్రామంలో ఇంటింటి తిరిగి ప్రచారం నిర్వహించి తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి కడప పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బ రాయుడు, కొండూరు సర్పంచ్ సుధా, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకి బుషికేశవ, ఎంపిటిసీ లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్ పి రాజారెడ్డి, నారాయణరెడ్డి, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, ఈశ్వర్ రెడ్డి, పొత్తపి నరసింహ, జయకృష్ణారెడ్డి, ఈటె మస్తాన్, ఈశ్వరయ్య, జగదీశ్వర్ రెడ్డి, శివయ్యస్వామి పాల్గొన్నారు.

## వ్యక్తిపై కత్తితో దాడి తీవ్ర గాయాలు

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన రఘునాథరెడ్డి (52)కి అతని తమ్ముడు రాజశేఖర్ రెడ్డి కి పొలం గట్టు విషయమై తగాదాలు నడుస్తున్నాయి. శనివారం ఉదయం ఈ విషయంపై ఇప్పట్ల గ్రామంలో ఇరువురికి ఘర్షణ జరిగినట్లు సమాచారం. సాయంత్రం పులివెందుల బైపాస్ రోడ్ లో రఘునాథరెడ్డి నిలుచుని ఉండగా రాజశేఖర్ రెడ్డి అరటి చెట్లు నరికే కత్తితో దాడి చేయడంతో బాధితుడికి మెడపై చేతికి తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితుడి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం కడపకు తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కడప ఎంపీ అభ్యర్థిగా షర్మిల రెడ్డి నామినేషన్



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: 3వ రోజు నామినేషన్ ప్రక్రియలో భాగంగా శనివారం కడప పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా "కాంగ్రెస్ పార్టీ" తరపున వైఎస్ షర్మిల నామినేషన్ దాఖలు చేశారు సంబంధిత పత్రాలను కడప పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజుకు వైఎస్ షర్మిల రెడ్డి సమర్పించారు ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సునీత తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమం కావాలంటే జగనన్న రావాలి

మొదటిపేజీ తరువాయి



నెరవేర్చాలేదని, చంద్రబాబు మతి అంతా తాత్కాలిక రాజధాని చుట్టూ తిరిగిందని, రాజధాని నిర్మాణం పూర్తి చేసి హైదరాబాద్ నుండి రాష్ట్రానికి వచ్చుంటే ఈ పరిస్థితి ఉండేదా అని ప్రశ్నించారు. ఓటు కు నోటు కేసులో దొరికి రాత్రికి రాత్రి హైదరాబాద్ నుండి పారిపోయి ఎందుకు వచ్చారని, చంద్రబాబు భుటకపు హామిలు ఎవరు నమ్మే పరిస్థితి లేదని, టిడిపి హయాంలో మహిళా సంఘాలు నిర్వీర్యం అయ్యాయని, ఇప్పుడు సిఎం వైఎస్ జగన్ మన మహిళా సంఘాలను దేశంలోనే ప్రథమ స్థానం లో నిలబెట్టారని, ఆరోగ్యశ్రీ అంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి, అమ్మ ఒడి అంటే వైఎస్ జగన్ గుర్తొస్తారనీ, చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక పథకం కానీ, ఒక ప్రాజెక్టు కానీ ఉందా అని, జలయజ్ఞం ద్వారా 90 శాతం పనులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పూర్తి చేశారు.ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి చంద్రబాబు మిగిలిన 10 శాతం పనులు కూడా పూర్తి చేయలేదు.సొంత నియోజకవర్గానికి నీరు కూడా ఇవ్వలేని ఘనుడు చంద్రబాబు, సిఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక ఆ పనులు పూర్తి చేసి కుప్పం కు నీరు అందించారు.బిజెపి, కాంగ్రెస్ అంతా చంద్రబాబు తోత్తులేషర్మిల చదువుతున్న స్క్రిప్ట్ అంతా చంద్రబాబు ఇచ్చిందే ,కిరణ్ కుమార్ రెడ్డి గురించి చాలా మందికి తెలియదు .కుట్ర పూరితంగా ముఖ్యమంత్రి అయిన వ్యక్తి కిరణ్ కుమార్ రెడ్డి.పుట్టపర్తి సాయిబాబా మృతి చెందితే, లారీలో లూటీలు చేశారు.రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైఎస్ జగన్ ను ముఖ్యమంత్రిని చేస్తారని అంతా భావించాం.కానీ కిరణ్ కుమార్ రెడ్డి, వైఎస్ జగన్ ను అరెస్ట్ చేస్తానని, రాష్ట్ర విభజన కు సహకరిస్తానని చెప్పి ముఖ్యమంత్రి అయ్యారు.కిరణ్ కుమార్ రెడ్డి వలన కాంగ్రెస్ భూస్థాపితం అయ్యింది.సొంత నియోజకవర్గాన్ని మాత్రమే అభివృద్ధి చేసుకుని పక్క నియోజకవర్గం ను వదిలేసిన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి.ఎన్నికల కోసం సూట్ కేసు తో వచ్చారు, ఎన్నికలు అయ్యాక సూట్ కేసు తో హైదరాబద్ వెళ్ళిపోతారు.ఇలాంటి నీచమైన వ్యక్తి గురించి ప్రజలు ఆలోచన చేయాలి.సిఎం వైఎస్ జగన్ కు ప్రజలంతా మద్దతుగా నిలవాలి, ఎమ్మెల్యేగా శ్రీనివాసులును, ఎంపిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లం గంగిరెడ్డి, రామిరెడ్డి ద్వజారెడ్డి, పంజం సుకుమార్ రెడ్డి, అజయ్ రెడ్డి, కిషోర్ రెడ్డి, తోట శివ సాయి, సిడి నాగేంద్ర, వేమన వర్మ, దినకర్ రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, చెవ్వు శ్రీనివాసుల రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు భూంపల్లి నాగరాజా, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# జగదభి రాముని ముగ్ధ మనోహర రూపం

మొదటిపేజీ తరువాయి







గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ గ్రామోత్సవంలో భజనలు, కోలాటాలు, కేరళ నృత్య ప్రదర్శనలు, కేరళ భజంత్రీలు ప్రత్యేకంగా భక్తులను ఆకర్షితులను చేశాయి. కన్నుల పండుగగా ఈ గ్రామోత్సవము సాగింది. పుర ప్రజలు భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవంలో పాల్గొని కోదండరామస్వామికి మంగళ హారతులతో నీరాజనం పలకడం జరిగింది. సాక్షాత్తు జగదభి రాముడు భక్తులను తరించుటకు నవనీత కృష్ణ అలంకారంలో పురవీధుల్లో సంచరిస్తున్నాడా అన్న భావనలు భక్తుల హృదయాల్లో ప్రతిధ్వనించాయి. అడుగడుగునా రామయ్య కీర్తనలే మంగళ హారతులు ఆధ్యాత్మిక నృత్యాల నడుమ గ్రామోత్సవం ఎంతో కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ నటేష్ బాబు,సూపరెంటెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్ ఆలయ సిబ్బంది రాజేంద్ర నాయక్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు. పురాణాల ప్రకారం శ్రీకృష్ణుడు వెన్నదొంగ రేపల్లెలో శ్రీకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే కాకుండా పక్కవారి ఇండ్లలో దొంగ వలె వెళ్లి వెన్నను ఆరగించేవాడు. ఆ చిన్ని కృష్ణుని లీలలను భక్తులకు గుర్తు చేస్తూ ఒంటిమిట్ట శ్రీ కోదండరాయుడు నవనీత కృష్ణ అలంకారంలో గ్రామోత్సవంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ముగ్ధ మనోహర రూపంలో ప్రకాశవంతంగా వెలుగొందుతున్న జగదభిరాముని ముఖ ప్రతిబింబ దృశ్యాన్ని పుర ప్రజలు తిలకిస్తూ భక్తి రసాలతో పరవశించి పోయారు. అనంతరం సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులకు పాంచరాత్రాగమ ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో ఆలయ అర్చకులు సుగంధ పరిమళాలు కలగలిపిన శుద్ధోదక పానీయాలు పంచామృత అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో అద్భుతంగా అలంకరించి అష్టోత్తర కుంకుమార్చనలు తీర్థప్రసాదాల మహా నివేదన మహా మంగళహారతి గైకొన్నారు. పై కార్యక్రమాలను తిలకించుటకు పుర ప్రజలే కాకుండా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అభిషేక కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.

## సంక్షేమ పథకాల సృష్టికర్త మన జగనన్న: పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి

పీలేరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరిచ్చినప్పటినుంచి ఇప్పటివరకు సంక్షేమ పథకాల సృష్టికర్తగా ఉన్నారని ప్రపంచంలో ఏ దేశం గాని దేశం లో ఏ రాష్ట్రంగానే ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయలేదని ఈ పథకాల వల్ల పేద బడుగు బలహీన వర్గాలు వారు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందారని మన రాష్ట్రంలో జగనన్న ద్వారా లబ్ధి పొందని వారంటూ ఎవరూ లేరని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ్ముడు కుమారుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం పీలేరులోని ఎస్వి డలక్స్ గుప్తా వీధి చెన్నారెడ్డి వీధి పెద్దిరెడ్డి అపార్ట్మెంట్స్ ఎల్బీఎస్ రోడ్ ఎన్నికల ప్రచారం సాగించారు ఈ ప్రచార కార్యక్రమానికి భారీగా అభిమానులు కార్యకర్తలు వచ్చారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట సెగ్మెంట్లో లో ని ఏడు నియోజకవర్గాలలో వైసిపి విజయకేతనం ఎగురుతుందని వచ్చు వచ్చేనెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో వైసీపీకి ఓటు వేయడానికి చాప కింద నీరులా ఓటర్లు ఉన్నారని మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఆయన తెలిపారు. పెద్దిరెడ్డి



వెంకటమిథన్ రెడ్డి మూడోసారి ఎంపీగా గెలుస్తారని సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ జీనత్ షఫీ, జడ్పిటిసి రత్నశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కడప గిరి, వైయస్సార్ పార్టీ యువ నాయకులు జావిద్, చందు, సాంబ, జాకీర్, షాకీర్, షబ్బీర్, ఉబేదుల్లా, ఖాదర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు టౌన్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు శనివారం టిడిపి పట్టణ అధ్యక్షులు. దాసరి బాబు.ఉపాధ్యక్షులు యపరాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలోకేక్ కటింగ్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 2014లో రాష్ట్రం విడి పోయాక లోటు బడ్జెట్‌తో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని తన అనుభవంతో అభివృద్ధి పథంలో నడిపించారు. తర్వాత జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అధోగతి పాలు అయ్యిందని ఆయన అన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాల ప్రతిపక్ష నాయకునిగా విశేష అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడుని ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించే విధంగా చంద్రబాబు నాయుడు ముందుకు పోతున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యపరాల చిన్న. దాసరి సత్య. కుర్ర రాధా. బురుగోళ్ళ చిన్నా. దాసరి శీను తదితరులు పాల్గొన్నారు

## అన్ని వర్గాలకు చంద్రన్నతో మేలు

### వాసుదేవాపురం ఇంటింటి ప్రచారంలో వరద



రాజుపాళెం,మేజర్‌న్యూస్: చంద్రన్న ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు శనివారం సాయంత్రం ఉప్పలపాడు, వాసుదేవాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆ గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు వరదరాజుల రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి పేదల అభివృద్ధికి పాటుపడతామన్నారు. ఈ అరాచక పాలనకు ముగింపు పలికెందుకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడుతో మంచి పరిపాలన అందుతుందన్నారు రాష్ట్రం కూడా సుభిక్షంగా ఉంటుందన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తోట మహేశ్వర్ రెడ్డి, తాటి శ్రీనివాసులు యాదవ్, వెంకటరామిరెడ్డి, అంకిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి హరినాథ్ రెడ్డి జొన్నారపు రామ సుబ్బారెడ్డి నాగేశ్వర్ రెడ్డి నారాయణరెడ్డి పెరుగు నాగరాజు నగిరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి దిక్సూచి చంద్రబాబు

## - టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ అభివృద్ధికి దిక్సూచి,విజన్ వున్న నాయకుడు, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడని ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా పేర్కొ న్నారు. శనివారం స్థానిక అభ్యర్థి నివాసం వద్ద పార్టీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడుకి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ఎపి రాజధాని నిర్మాణం,పోలవరం పూర్తి చేయడం చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా ఉండాలంటే అప్పుల నుంచి గట్టెక్కాలన్నా చంద్రబాబు నాయుడు పాలనతోనే అది సాకారమవు తుం దన్నారు. త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి చంద్రబాబు నాయు డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి కావడం ఖాయమని,ఎన్డిఏ ప్రభు త్వం అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ అధికారం చేపట్టనున్నదని విశ్వా సాన్ని వ్యక్తం చేశారు.మదనపల్లె నియోజక వర్గం సర్వతోముఖాభివృద్ధికి కట్టు బడి సేవలందిస్తామన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే మదనపల్లి కేంద్రంగా జిల్లా చేస్తామని చెప్పారు. కావున సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి ఎమ్మెల్యే అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై తనకు, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డికి పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.ఎం.రఫీ, కొడవలి శివ ప్రసాద్, రాధ, రామకృష్ణ, సిద్దప్ప, యర్రబల్లి వెంకటరమణరెడ్డి, డాన్స్ రెడ్డెన్న, నాగూర్ వలి, షంషీర్, నీలకంఠ, మల్లికార్జుననాయుడు, ఇంతియాజ్, నవీన్ చౌదరి, బీదం గురునాథ్‌యాదవ్, జీవీనాయుడు, బాబునాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయ జ్యోతికి బీఫారం అందజేస్తున్న షర్మిలా రెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియమింపబడిన ఎన్ డి విజయజ్యోతికి జాతీయ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురా లు వైఎస్ షర్మిల రెడ్డి శనివారం కడపలో బి ఫారం అందజేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి తెలిపారు.షర్మిలరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని షర్మిలమ్మ ఆశీస్సుల తో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పిలుపునిచ్చారు. బద్వేల్ నియోజకవర్గంలో రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి ఎంతో అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. రానున్న ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో షర్మిలరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు బద్వేల్ నియోజకవర్గ ప్రజలు వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే అభ్యర్థి విజయజ్యోతికి, ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల రెడ్డికి హస్తం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలి పించే బాధ్యత మీదే అని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జిల్లా నల మూరు నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేద్దాం

## ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్‌కుమార్ రెడ్డి, ఎస్.రెడ్డి సాహెబ్



మదనపల్లె, మేజర్ న్యూస్ : త్వరలో జరగబోవు శాసనసభ ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం గా కలిసికట్టుగా పనిచేద్దామని, బిజెపి అంటే బాబు, జగన్ పవన్ అని వారిలో ఏ పార్టీకి ఓటు వేసినా బీజేపీ కి ఓటు వేసినట్లే నని నియోజకవర్గం నాయకులు షేక్ రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. శనివారం మదనపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం నాయకులు షేక్ రెడ్డి సాహెబ్‌తో కాంగ్రెస్ పార్టీ మదనపల్లి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మల్లెల పవన్‌కుమార్ రెడ్డి సమావేశ మయ్యా రు. కమిటీ మెంబర్లు కార్యకర్తలను కలిసి పార్టీ బలోపేతం, ప్రచారం, బూత్ లెవెల్ ఏజెంట్లు నియామకం అంశాలపై చర్చించారు. ఈ సందర్భం గా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ బీజేపీ కులమతాల మధ్య చిచ్చుపెట్టి సిఏఏ, ఎన్ఆర్సి వంటి కొత్త చట్టాలు తీసుకువచ్చి మైనారిటీలను భయ భ్రాంతు లకు గురి చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. పవన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియో జకవర్గంలో ప్రచారం జోరుగా జరుగుతోందన్నారు. అందరం కలిసి మదన పల్లి పట్టణం మండలాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేసి కాంగ్రెస్‌పార్టీని గెలి పించు కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్య క్షురాలు మీనా కుమారి, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే. బాష, సోమశేఖర్, మహమ్మద్ రఫీ, పాలేటి, రవి, మహబూబ్ పీర్, నాగరాజ, మహ్మద్ అలీ, ఖాసీం, బక్షు, మస్తాన్, అమీర్ జాన్, శ్రీనివాసులు, షాజహాన్, ద్వారకనాథ్ రెడ్డి, అర్బాజ్, రిజ్వానా, ఆయేషా, సయ్యద్, సోను, ఈశ్వరమ్మ, సమీర్, బయ్యారెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, ప్రమీల, వెంకటరమణ పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ముందుకు...

## ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థులు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా చిట్వేలి మండలం కోడూరు శాసనసభ నియోజక వర్గపు జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపు కోసం ముక్కా వారి కుటుంబంలో ఎండలను సైతం లెక్కచేయకుండా మహిళలు ముం దంజలో ఉండి ప్రచారం చేస్తూ ఉన్నారు రూపానంద రెడ్డి భార్య ముక్కా వరలక్ష్మి తో పాటు ఆయన కోడలు కూడా ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేస్తూ మహిళలను ప్రత్యేకంగా కలుస్తూ ఉమ్మడి కూటమిశాసనసభ అభ్యర్థి గెలిస్తే రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని సూపర్ సిక్స్ పథకా లను ప్రతి కుటుంబంలో దగ్గర ఉండి వారికి వివరిస్తూ ముందుకు సాగు తున్నారు మరోపక్క స్వచ్ఛందంగా పార్టీ క్యాడర్ మొత్తం ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటూ ప్రత్యర్థి పార్టీకి గెలుపు అంత ఈజీ కాదని కచ్చితంగా తమ పార్టీ అభ్యర్థి గెలుస్తారని సాయి వికాస్ రెడ్డి సతీమణి శిరీషసవాల్ విసిరుతున్నారు ఏది ఏమైనప్పటికీ కోడూరు నియోజకవర్గంలో రసవత్తర పోటీ నెలకొందని నువ్వా నేనా అనే రీతిలో ప్రచారం సాగిస్తూ ఇరువురు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లారీ సుబ్బరాయుడు రాజు కుంట సర్పంచ్ గుత్తి నరసింహ మైలపల్లి మాజీ సర్పం చ్ శ్రీనివాసులు రాజు గుంట ఎంపిటీసీ నాగర్జున నరసింహరాజు పవన్ రాజు తేజ నాగేంద్ర యానాది రాజు నూకరాజు ఎల్లమ్మరాజు పాండురాజు నాగరాజు నాగరాజు బత్తిన వేణుగోపాల్ రెడ్డి శివ ఎం నాగేష్ వి సుధాకర్ రాజు పి సుబ్రహ్మణ్యం రాజు తిరుమలయ్య సుబ్బయ్య చిన్నయ్య రామయ్య కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

## ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి...



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని చింతల పల్లె గ్రా మంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్సీ డిసి గోవిం ద్ రెడ్డి ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తు న్న జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వ దించండి జగనన్న ముఖ్యమంత్రి గా ఉంటేనే పేద ప్రజలు సంతోషంగా ఉంటారు. అక్క చెల్లమ్మలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని మోసం చేసిన పచ్చ పార్టీకి ఓటు వెయ్యద్దు ఆడబిడ్డల సంక్షేమం కోసం ఆసరా చేయూత ఇచ్చి ఆదుకున్న జగనన్న కు అండగా నిలవాలి ప్రతిపక్ష పచ్చ పార్టీలు చేసే అసత్య ప్రచారాలు నమ్మి మోసపోవద్దని ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి వేయించి ఎమ్మెల్యే అభ్యర్థులు సుధమ్మని ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆప్కాస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జడ్పిటిసి గురువిరెడ్డి, ఎంపీపీ నిర్మల నారాయణ, మాజీ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ప్రభు, జేసీఎస్ కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గురయ్యా ,రాళ్లపల్లి నరసిం హులు, వెంకటసుబ్బయ్య, మదిలేటి, ప్రచారంలో స్థానిక వైసీపీ నాయకులు మండల వైసీపీ నాయకులు బూతు కన్వీనర్లు యువకులు కార్యకర్తలు వైసిపి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే

# జగన్ పోవాలి - బాబు రావాలి



ఖాజీపేట మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఓడిపోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రావాలని డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. డిఎల్ రవీంద్రా రెడ్డి తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించినందుకు మైదుకూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ డిఎల్‌కు కృతజ్ఞతలు తెలిపేందుకు శనివారం ఖాజీపేటలోని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా డిఎల్ రవీంద్రారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ 2019 లో రాష్ట్ర ప్రజలందరూ చేసిన ఒక చిన్న పొరపాటు కారణంగా వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాడని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండి పడ్డారు. జగన్ పరిపాలన ఒక సైకో పరిపాలనగా చరిత్రలో నిలిచి పోతుందని రాష్ట్రం లో లిక్కర్, ఇసుక, మైనింగ్ మాఫియాలతో వైసిపి నాయకులు చెలరేగి పోతున్నారని లక్షల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019లో చేసిన పొరపాటును మరొక్క సారి చేయ కుండా ప్రజలందరూ జాగ్రత్త పడాలని సూచించారు. 2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాట పడుతుందని తెలిపారు పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే చంద్రబాబు నాయుడు సహకారంతో మైదుకూరును అభివృద్ధి పథంలో అగ్ర భాగాన నిలుపుతాడని ప్రతి ఒక్కరు సుధాకర్ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డియల్ వర్గీయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

## - టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్

మదనపల్లె,మేజర్ న్యూస్ : అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ మాజీ ముఖ్యమంత్రి,టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.శనివారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు 74వ జన్మదిన వేడుకలను ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు విజినరీ కలిగిన నాయకుడని,20 సంవత్సరాల ముందు ఏం జరుగుతుందో ఊహించి దానికి అనుగుణంగా నేడే ప్రణాళికలు రచించే నాయకుడని,ప్రపంచంలో రాజకీయ నాయకులలో ఇటువంటి వారు అరుదుగా ఉంటారని కొనియాడారు.గ్లోబల్ వార్మింగ్ ద్వారా ఉష్ణోగ్రతలలో మార్పులు పెరుగుతున్నాయని,ఉష్ణోగ్రతలను తగ్గించడానికి నీరు-చెట్టు ద్వారా విపరీతంగా మొక్కలను నాటించాలని,అదేవిధంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని,భూగర్భ జలాల పెంపుకు అనేక చెక్ డ్యాములు కట్టి వాటర్ షెడ్ల ద్వారా భూగర్భ జలాల పెంపుకు దోహదం చేశారని గుర్తుచేశారు.యువతను విద్య ఉపాధి అవకాశాలలో మెరుగుపరచడం ద్వారా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని ప్రోత్సహించారని అనేక వేల మంది తెలుగువారు విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు.వచ్చే నెలలో జరిగే ఎన్నికలలో మదనపల్లి నియోజకవర్గంలో షాజహాన్ బాషాని గెలిపించుకోవడం ద్వారా మరోసారి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు.తూర్పున సూర్యుడు ఉదయించడం ఎంత నిజమో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం కూడా అంతే నిజమన్నారు.జనసేన-తెలుగు దేశం-బిజెపి ఉమ్మడి ప్రభుత్వమని అదేవిధంగా రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తు మీద ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ,అన్వర్ బాషా,తెలుగు యువత నాయకులు నాదెండ్ల అరుణ్ తేజ,గండికోట గణేష్,రాటకొండ రాజేష్,గగన్,బద్దెల రాజన్న,కత్తి లక్ష్మన్న,ఉమేష్,రామచంద్ర నాయుడు,పూల మురళి,ప్రణవ్,చలపతి,రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు

## ఆహ్వానించిన ఆర్ శ్రీనివాస రెడ్డి



కడప సిటీ మేజర్ న్యూస్: టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీని వాసులు రెడ్డి సమక్షంలో శనివారం నగరం లోని చిన్న చౌక రెడ్డి కాలనీలో వైసిపి నుంచి టిడిపిలోకి కొంత మంది చేరారు ఆయన కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వా నించారు ఇందులో కడప పార్లమెం టు అభ్యర్థి భూపేష్, కడప నియోజ కవర్గ అభ్యర్థి ఆర్ మాధవి ఆకేటి అమర్నాథ్ ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుం బాలు పార్టీలో చేరారు. టిడిపి నేతలకు స్థానిక ప్రజలు భారీగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, దుర్గాప్రసాద్, శివకొండా రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, జిలానీ బాషా,అర్జున్, రాంప్రసాద్ పాల్గొన్నారు

# ఓ ప్రైవేటు ఆసుపత్రిలో దారుణం

మొదటిపేజీ తరువాయి







ఆర్తనాదాలతో ఆసుపత్రి మొత్తం కంపించింది. దీంతో ఆసుపత్రిలో ఉన్న రోగులు, యాజమాన్యం ఏమి అయింది అని ఉలిక్కిపడ్డారు. అనంతరం లిఫ్ట్ దగ్గరకు వెళ్లి చూస్తే లిఫ్ట్ నుంచి పెద్దగా శబ్దాలు రావడంతో అతి కష్టం మీద లిఫ్ట్ తలుపులుతెరచి గాయపడిన వారికి అదే ఆసుపత్రిలో యజమాన్యం తూ తూ మంత్రంగా వైద్య సేవలు అందించి బాధితులు ఇంటికి వెళ్లి పోవాలని ఆదేశాలు జారీచేశారు. గాయపడిన వారు చిన్నమండెం మండలం కదిరివాండ్లపల్లెకు చెందిన సురేష్, నరసింహులు, నారాయణ, మల్లక్క, రామయ్య,నాగమ్మ, సిద్దయ్యలు కాగా రాయచోటికి చెందిన మరికొంత కూడా ఉన్నారు. గాయపడిన వారికి ప్రతి ఒక్కరికి కాళ్లు విరిగాయి. ఇదే ఆసుపత్రిలో నెల కిందట ఆదే లిఫ్ట్ వైరు తెగి కిందపడి ఆసుపత్రికి చెందిన బంధువులకు కూడా గాయాలు అయినట్లు తెలిసింది. రాత్రి జరిగిన సంఘటన రెండవది. ఈ విధంగా ఒకే ఆసుపత్రిలో రెండు ప్రమాదాలు జరిగితే ఆసుపత్రి యాజమాన్యం మాత్రం నిమ్మకు నీరెత్తిట్లు వ్యవరిస్తున్నారు. ఇప్పటికైనా ఆసుపత్రి యాజమాన్యం భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఆసుపత్రి ఎదుట బాధితుల ధర్నా :**

వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలోని లిఫ్ట్ కూలి ప్రమాదానికి గురైన బాధితులు శుక్రవారం రాత్రి ఆసుపత్రి ముందర ధర్నాకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి అభ్యర్థి మందిపల్లి రాంప్రసాద్ రెడ్డి  సంఘటన స్థలానికి చేరుకుని యాజమాన్యంతో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తానని సర్ది చెప్పారు. కూలీ నాలి చేసుకుంటేనే పూట గడవని మాలాంటి వాళ్లకు గాయాలు కావడంతో మా కుటుంబాలు ఏ విధంగా పోషించుకోవాలి అని బాధపడుతున్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 50 కి పైగా ముస్లిం కుటుంబాలు చేరిక



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన ప్రముఖ ముస్లిం మైనార్టీ నాయకులు బంగారు వ్యాపారస్తులు షేక్ మక్బూల్ భాష దాదాపు 50 కుటుంబాలతో కలిసి శనివారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధ్యక్షతన వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మక్బూల్ బాషా మాట్లాడుతూ గత 5 సంవత్సరాలలో సీఎం జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలతో పాటు ముస్లిం మైనార్టీ నాయకులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. అందుకే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధ్యక్షతన వైసీపీ పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపుకుజమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గెలుపుకు తామంతా కష్టపడి పని చేస్తామని తెలిపారు. అలాగే పట్నంలోని 20 వార్డులో యువ నాయకుడు దొమ్మరనంద్యాల మహమ్మద్ హనీఫ్ ఆధ్వర్యంలో మరో 50 కుటుంబాలు, అతని అనుచరులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కౌన్సిలర్ ముల్లా జానీ, వైసీపీ పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దఫేదార్ ఫయాజ్ భాష,వైసీపీ నాయకులు డాక్టర్ ఆగష్టిన్ రాజు, ముస్లిం మైనార్టీ నాయకులు, 17వ వార్డు వైసిపి ఇన్చార్జి బేపారి షామీర్ అలీ, వైయస్సార్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నుంచి వైసీపీలోకి 40 కుటుంబాలు



రాజంపేట, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఏపీఐఐసి డైరెక్టర్ తంబల్ల వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్  మురళి రెడ్డి ఆధ్వర్యంలో పోలి గ్రామపంచాయతీ శేషన్న గారి పల్లె గ్రామం నుంచి పోలి మాజీ ఉపసర్పంచ్ లింగుట్ల ప్రసాద్ నాయుడు, వారి వర్గం దాదాపు 40 కుటుంబాలు శనివారం తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చొప్ప ఎల్లారెడ్డి, రాజంపేట మండల రూరల్ పార్టీ కన్వీనర్ బొల్లినేని రామ్మోహన్ నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి పాపినేని విశ్వనాథ్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి సుబ్బరాజు, పార్టీ నాయకులు అరిగెల సౌమిత్రి, నాగేశ్వర్ నాయుడు, సురేంద్ర, సుమన్, శేషన్న గారి పల్లె గ్రామస్తులు సుబ్బయ్య, నరసింహులు, పెంచలయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబుతోనే నవ్యాంధ్ర అభివృద్ధి

### ఘనంగా నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు  74వ జన్మదిన వేడుకలను నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 2014లో రాష్ట్రం విడిపోయాక లోటు బడ్జెట్‌తో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని తన అనుభవంతో అభివృద్ధి పథంలో నడిపించారు. తర్వాత జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అధోగతి పాలు అయ్యిందని ఆయన అన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాల ప్రతిపక్ష నాయకునిగా విశేష అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడుని ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించే విధంగా చంద్రబాబు నాయుడు ముందుకు పోతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి , తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణపై విధ్యార్థులకు అవగాహన




వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక అగ్నిమాపక కేంద్రం ఇంఛార్జి అధికారి టి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం ఏపి గురుకుల పాఠశాల నందు ఫైర్ ఎక్విప్మెంట్ గురించి, ప్రమాద నివారణ చర్యలుపై వివరించారు. అనంతరం అందుకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుగుణమ్మ, ఉపాధ్యాయులు, ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకు మద్దతివ్వండి

### ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ప్రచారం



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి ,సికె దిన్నె జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజుల రెడ్డిలు శుక్రవారం చింతకొమ్మదిన్నె మండలంలోని ఊటుకూరు పంచాయతీలో ముమ్మరంగా ప్రచారం చేశారు. జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలకు అలాగే రవి అన్న చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి వైసీపీకే మా ఓటు అంటూ ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారు ఇందులో భారీగా ఇందులో మండల నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీకి మేడా దెబ్బ

మొదటిపేజీ తరువాయి

పోలి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు కు తోడు ఇతర టిడిపి సీనియర్ నాయకులు పనిచేస్తుండడం, వీళ్ళకి తోడుగా ఇప్పుడు మేడా అనుచరులు పెద్ద ఎత్తున టిడిపికి మద్దతు ప్రకటిస్తూ పార్టీలో చేరుతుండడంతో రాజంపేట టిడిపిలో గెలుపు ధీమా కనిపిస్తుంది. మరి ఈ ఉత్సాహాన్ని టిడిపి పోలింగ్ వరకు నిలబెట్టుకోవాలని పలువురు టిడిపి నాయకులు బలంగా కోరుకుంటున్నారు.

**దిద్దుబాటు చర్యల్లో వైకాపా అధిష్టానం**

మేడా అనుచరులు దెబ్బతో వైసిపికి జరిగే నష్టాన్ని భర్తీ చేసేందుకు వైకాపా అధిష్టానం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. భారీగా నాయకులను రాజంపేటకు పంపిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజంపేటలో వైకాపా జెండా ఎగిరేలా చర్యలు చేపడుతున్నారు. శనివారం నాడు కూడా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో పాటు ఇతర నాయకులు కూడా రాజంపేట వైకాపా శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు. మొత్తానికి వైకాపాకు మాత్రం మేడా దెబ్బ బాగానే తగిలింది అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

## వైకాపా ప్రభంజనంలో కూటమి తుడిచిపెట్టుకుపోవడం ఖాయం

### - మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు దేశాయ్ తిప్పారెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : వచ్చే నెలలో జరిగే ఎన్నికలలో ఏపీలో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని, ఆ ప్రభంజనంలో కూటమి తుడిచి పెట్టుకుపోతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం 7వ వార్డులో కౌన్సిలర్ లతా సుధాకర్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ సతీమణి తస్నీమ్,మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,వైస్ ఛైర్మన్ జింకా వెంకటా చలపతి,కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్,రేణుకమ్మ,కొండుపల్లి ప్రసాద్ బాబు,రహీం,యువనాయకులు సాయి శేఖర్ రెడ్డి,పవన్ తేజ, ఆర్టీఐ నూర్,మరాఠ సంఘం నాయకులు శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. సీఎం జగన్‌ను ఒంటరిగా ఎదుర్కొనే సత్తా లేక చంద్రబాబు నాయుడు జనసేన, బీజేపీతో జతకట్టాడని ఎక్కడ ఏ అభ్యర్థిని నిలపాలో అర్థంకాక దిక్కుతోచని స్థితిలో పడిపోయారని ఏద్దేవా చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు మరోసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు. అనంతరం వార్డు కౌన్సిలర్ లతా సుధాకర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలే వైఎస్సార్సీపీకి గెలుపునకు సోపానాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు యధావిధిగా చేరాలంటే మరోసారి వైఎస్ఆర్సిపిని ఆదరించాలని,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

## కుల,మతాలకు అతీతంగా కమలాపురం ఉరుసు

### గోడపత్రాలను ఆవిష్కరించిన ఎస్.ఐ. ఋషికేశ్వర్ రెడ్డి, కమీషర్ రాయుడు
### 23న గంధం , 24 ఉరుసు



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం ఉరుసు ఉత్సవాలు కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ కన్వీనర్ ఇస్మాయల్ తెలిపారు. స్థానిక దర్గా ఉత్సవాల సందర్భంగా శనివారం గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎస్.ఐ. ఋషికేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమీషర్ రాయుడు పాల్గొన్నారు. దర్గా కమిటీ గోడ పత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రత్యే గుర్తింపు కమలాపురం దర్గాకు ఉందని తెలిపారు. జిల్లాలోని నలుమూలల నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు. దర్గా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేసి ఉరుసు ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కమిటి సభ్యులకు పిలుపునిచ్చారు. ఉరుసు ఉత్సవ కమిటి కన్వీనర్ షేక్ ఇస్మా యిల్ మాట్లాడు తూ కమలాపురం దర్గా ప్రభుత్వ ప్రోటోకాల్ హర్షించదగ్గ విషయమన్నారు. వేలాది మంది వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉరుసు ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బిజెపికి ఓటు వేస్తే బూడిదలో వేసినట్లే

### ఎమ్మెల్యే అభ్యర్థి మూలే సుధీర్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : బిజెపికి ఓటు వేస్తే బూడిదలో వేసిన పన్నీరు లాంటిదని వైసీపీ ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పి.బొమ్మేపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామసుబ్బారెడ్డి వర్గం వారు గతం వదిలి పని చేసి వైసీపీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సమస్యలు ఎమున్నా కూర్చొని పరిష్కరించుకుందామని సూచించారు. కరెంటు స్తంభం ఏర్పాటు చేయాలిని మహేశ్వర రెడ్డి అనే రైతు అడిగితే వెంటనే సర్పంచ్‌కు చెప్పి పరిష్కరించాలని తెలిపారు. ప్రతి ఇంటికి జగన్ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఇల్లు రానివారిని గుర్తించి వచ్చే మన ప్రభుత్వంలో ప్రతి లబ్దిదారునికి ఇంటి పట్టా ఇప్పిస్తానన్నారు. మళ్ళీ జగన్ ప్రభుత్వం వస్తేనే పథకాలు ఇంటి వద్దకు వస్తాయని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను, అవినాష్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామనాథ రెడ్డి, ముద్రా అమర్ నాథ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, చౌడప్ప, శ్రీనివాసులు, గురివి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లా జానీ, ఉప్పలపాటి యోబు, నాగేశ్వర్ రెడ్డి, రమణ, అంకాలయ్య, గాజుల రామచౌడయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కళ్యాణానికి భక్తులకు తలంబ్రాలు సిద్ధం



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్: ఒంటి మిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 22వ తేదీ సోమవారం సాయంత్రం టిటిడి ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించే సీతారామ కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు అందజేసే స్వామివారి లడ్డు ప్రసాదం, తలంబ్రాలు టీటీడీ సిబ్బంది సిద్ధం చేయడం జరిగింది. దాదాపు 300 మంది సేవకులు రెండు లడ్లు, కంకణం, ముత్యము, పవిత్రమైన తలంబ్రాలు కల్యాణానికి వచ్చే భక్తులకు సమర్పించేందుకు ప్యాకెట్లలో పొందుపరిచి సిద్ధం చేసి కళ్యాణ వేదిక వద్ద హాల్లో భద్రపరిచారు. ఈ ప్యాకింగ్ కార్యక్రమాన్ని డిప్యూటీ ఈవో ప్రశాంతి పర్యవేక్షించడం జరిగింది.

## ముగ్గురు పిల్లలతో కలసి తల్లి ఆత్మహత్య

### గండిమడుగులో దూకి బలవన్మరణం





గాలివీడు,మేజర్‌న్యూస్ : గాలివీడు మండలకేంద్రంలోని చిలకలూరిపేటకు చెందిన వేముల నాగరాణి(30) తన ముగ్గురు పిల్లలు నవ్యశ్రీ (10), దినేష్(6), జాహ్నవి(3) కలసి గండిమడుగులో దూకి బలవన్మరణానికి పాల్పడిన విషాద ఉదంతం ఆకుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.అభం శుభం తెలియని ముక్కుపచ్చలారని చిన్నారులు జన్మనిచ్చిన తన తల్లి చెప్పినట్లుగానే ఆమె వెంట నడిచారు. వారికి తెలియదు మరి కాసేపట్లో మృత్యుఒడిలోకి చేరుతామని, భార్య భర్తల మధ్య వివాదం కాస్తా ముక్కుపచ్చలారని చిన్నారుల ప్రాణాలను అర్థాంతరంగా బలిగొంది. ఆతల్లికి ఎంత కష్టం వచ్చిందో ఏమో భర్తపై కోపంతో పిల్లల ఆయుష్షును అర్థాంతరంగా ముగించేస్తూ క్షణికావేశంతో కర్కశమైన పాషాణంతో తన ముగ్గురు పిల్లలను ఒక్కసారిగా మడుగు నీటిలోకి తోసి తానూ ప్రాణాలొదిలింది.గాలివీడు ఎస్సై వెంకటప్రసాద్ కథనం మేరకు మృతురాలి తల్లి రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. గాలివీడు సచివాలయంలో గ్రామ వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న వేముల విక్రమ్ మృతి చెందిన భార్య నాగమణి తన ముగ్గురు పిల్లలతో కలసి మండలకేంద్రంలోని చిలకలూరిపేటలో నివాసముంటున్నారు.అయితే కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం లేకపోవడంతో విక్రమ్ వాలంటీర్‌గా వుంటూ ఆటో నడిపేవాడు. ఇదే క్రమంలో మద్యానికి బానిసై పరాయి మహిళతో అక్రమ సంబంధం కొనసాగించాడు. ఇదే విషయమై పలుమార్లు భార్యాభర్తల మధ్య వివాదం నెలకొంది.శుక్రవారం రాత్రి ఇద్దరి మధ్య గొడవ జరగడంతో రాత్రంతా మనస్తాపానికి గురైన మృతురాలు నాగరాణి శనివారం వేకువ జామున 3 గంటల ప్రాంతంలో తన ముగ్గురు పిల్లలను వెంటబెట్టుకుని వెళ్లి గండిమడుగులో దూకి ప్రాణాలొదులుతున్నట్లు తల్లికి చారవాణి ద్వారా సమాచారం ఇచ్చింది.వెంటనే పోలీసులకు సమాచారం అందించిన కుటుంబ సభ్యులు గండిమడుగు వద్దకు వెళ్లి అన్వేషించగా నీటి గట్టున ఉన్న చారవాణి,పాదరక్షాల ఆధారంగా మడుగులోకి దూకి మృతదేహాలను వెలికితీశారు. కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు




మైదుకూరు, మేజర్‌న్యూస్: అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు ప్రజలు, విద్యార్థులను పిలిపించి కరపత్రాలు పంచి, ఈ వారం రోజులు జరిగిన కార్యక్రమాలు గురించి ప్రజలకు తెలియజేస్తూ అగ్ని మాపక పరికరాలను అగ్ని ప్రమాదాలపై పై ఏ విధంగా ఉపయోగిస్తారో వారికి వివరించారు. అగ్నిమాపక పరికరాలు పనితీరు, వాటి ఉపయోగం ప్రజలు తెలిపారు. వేసవి కాలం నందు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపో మేనేజర్ మైదుకూరు కే.శ్రీనివాసరావు ప్రజలు, విద్యార్థులు మరియు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి 36వవార్డు నందు ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య నాగరాజు తిరుమలనాథ్ ఉమ్మడిశెట్టి సత్యం కుంటుమల్ల బాలయ్య చెన్నా కృష్ణమూర్తి నరసింహులు వెంకటేశ్వరరావు గోపాల్ రెడ్డి తిరుమలయ్య సుధాకర్ భోగా వీరయ్య వెంకటకొండయ్య అంజి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్ , పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి, దేవగుడి వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భూలోక స్వర్గలోకాలను తలపించే విధంగా ఏకశిలా నగరం

ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 22వ తేదీ సోమవారం సాయంత్రం టిటిడి ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించే సీతారామ కళ్యాణం ఉత్సవానికి టీటీడీ అధికారులు ఆలయాన్ని కళ్యాణ వేదికను పెద్ద పెద్ద విద్యుదీపాలంకరణలతో ప్రకాశవంతంగా తీర్చిదిద్దడం జరిగింది. ఏకశిలానగరం ఒంటిమిట్ట విద్యుదీపాలంకరణల మధ్యలో భూలోక స్వర్గలోకాలను తలపిస్తోందనీ చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. శ్రీ కోదండ రామాలయం కళ్యాణ వేదిక ప్రధాన కూడళ్ల వద్ద భక్తులను ఆకట్టుకునే విధంగా విద్యుత్ దీపాల ఫ్లెక్సీలు అలంకరణలు శ్రీమహావిష్ణువు దశావతారాలు ఏర్పాటు చేయడం జరిగింది. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తుల సౌకర్యార్థం ఎండ వేడిమి తట్టుకోవడం కోసం 200 ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేశారు. వజ్ర కిరీటం శ్రీ డైమెన్షనల్ వెంకటేశ్వరుడు, కళ్యాణం కోసం 28 ఎల్ఈడి స్క్రీన్లు టీటీడీ అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం అత్యంత విద్యుత్ దీపాలంకరణలతో భూమికి వచ్చిన స్వర్గంలా అగుపిస్తోంది. ఎలక్ట్రికల్ గార్డెన్ విభాగాలు చేపట్టిన పుష్పాలంకరణలు, ఆకాశవంతమైన విద్యుత్ దీపాలు భక్తులను ఆకర్షితులను చేస్తున్నాయి. ఆలయ సముదాయము కళ్యాణ వేదిక వద్ద అద్భుతమైన ట్రస్ లైటింగ్ ఏర్పాటు చేశారు. దేవాలయం కళ్యాణ వేదిక రహదారులను కలుపుతూ వివిధ రకాల దేవతామూర్తులు 7, 30 చిన్న పెద్ద విద్యుత్ కటౌట్లు ఏర్పాటు చేశారు. ఇందులో లక్ష్మీ వెంకటేశ్వర, సీతారామ, శ్రీరామ పట్టాభిషేకం, శ్రీ మహా విష్ణువు దశావతారాలు కటౌట్ ఏర్పాటు చేశారు. అష్టలక్ష్ములు, తుంబురుడు, అన్నమాచార్యులు వంటి చిన్న కటౌట్లు, గోపురం, ఆలయ ప్రాంగణం దీపాలంకరణ, శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ డైమెన్షనల్



కటౌట్, ఆలయం వద్ద ఒకటి కళ్యాణ వేదిక వద్ద మరొకటి విద్యుత్ డైమండ్ కిరీటం నమూనా భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ దీపాలను అలంకరించుటకు దాదాపు 100 మంది కార్మికులు రోజులపాటు రాత్రింబగళు కష్టపడడం జరిగింది. సోమవారం 22వ తేదీ రాత్రి సీతారామ కళ్యాణం రోజున భక్తులు వీక్షించేందుకు వీలుగా ప్రధాన ఆలయానికి, సమీపంలో మరియు కళ్యాణ వేదిక వద్ద చుట్టుపక్కల 26 ఎల్ఈడి స్క్రీన్ టీవీలు ఏర్పాటు చేయడం జరిగింది. అత్యుత్తమ ఆడియో కోసం లైన్ అరే సౌండ్ మెకానిజంతో రేడియో మరియు బ్రాడ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. కళ్యాణ వేదిక వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ ఈ సంవత్సరము ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలను టీటీడీ అధికారులు తారాస్థాయిలో నిర్వహిస్తారని చెప్పాలి.

# పెద్దాయనను తలపిస్తున్న యువనేత..!

## వాడవాడలా రితేష్ రెడ్డి ప్రచారం- కూటమి నేతలలో కొత్త జోరు





బద్వేలు మేజర్ న్యూస్: కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీకి కంచుకోట బద్వేలు నియోజకవర్గం నాలుగు దఫాలు ఎమ్మెల్యేగా గెలిచిన బీజవేముల వీరారెడ్డి రెండు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్లో మత్స్య పాడి పరిశ్రమ శాఖ మంత్రిగా పనిచేసిన వీరారెడ్డిని పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్దాయన అంటూ అభిమానంగా పిలుచుకునే వారు. ఈ హోదాను నిలబెట్టుకునే క్రమంలో వీరారెడ్డి పెద్దగానే కృషి చేశారని చెప్పవచ్చు. కార్యకర్తల విషయంలో అధికారులకు ఎవరికైనా ఫోన్ చేసి చెప్పవలసి వస్తే ఆయన కొంత కటువుగానే మాట్లాడేవారని ఇప్పటికీ ప్రజలు అనుకుంటారు. ఉదాహరణకు స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి అక్రమంగా అదుపులోకి తీసుకున్న సిఐ తో మాట్లాడవలసి వస్తే.... అమ్మ నేను మంత్రి వీరారెడ్డిని మాట్లాడుతున్నాను అమ్మ అవతల పార్టీ వారి మాటలు విని మా వాళ్లను ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తుంది ఈ విషయమై నేను మీ ఎస్పీ గారితో మాట్లాడుతాను ముందు వారిని వదిలిపెట్టు అంటూ సునిసితంగా హెచ్చరిస్తారు. అప్పటికి వినకపోతే చట్టం మాకు తెలుసు మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఊరుకోము మాకు పనిచేసేవారు చాలామంది ఉన్నారు. మీ సేవలు మాకు అవసరం లేదు అంటూ బదిలీకి సిద్ధంగా ఉండు అని కాస్త కఠినంగానే మందలిస్తారనేది అప్పట్లో నియోజవర్గంలో పనిచేసిన అధికారులందరికీ తెలిసిన విషయమే. సమకాలికంగా సదరు ఉద్యోగులకు ఏదైనా అవసరమైతే వెంటపెట్టుకొని హైదరాబాదుకు తీసుకెళ్లి సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తాడనే మంచి పేరు కూడా ఆయన సొంతం పట్టుదలకు మారుపేరైన స్వర్గీయ మంత్రి వీరారెడ్డిని తలపిస్తూ ఆయన మనుమడు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి తాతను తలపిస్తూ తనదైన శైలిలో అందరినీ ఆకట్టుకుని అంతర్గత వివాదాలకు తావు లేకుండా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా అన్ని తానై పాదయాత్రతో యువగలంలో భాగంగా హోరెత్తించాడు. ఈ దశలో అధికార వైసిపి అంతర్ మదనములో పడిపోయింది పెరిగిపోతున్న ప్రజా వ్యతిరేకత ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగుల సహాయ నిరాకరణ మరోవైపు అదుపుతప్పిన శాంతి భద్రతలు భూ కబ్జాలు సహజ వనరుల దోపిడీ తదితర అంశాలతో సతమతమవుతున్న వైసిపి కి దీటుగా పసుపు జెండా సమున్నతంగా ఎగిరేందుకు దూసుకెళుతున్న రితేష్ రెడ్డి చర్యలు అధికార పార్టీ వెన్నులో వణుకు తెప్పించాయి ఈదశలో ఎన్నికల కోడ్ వచ్చిందంటే చాలు వైసీపీ,టీడీపీలోకి వచ్చే జంపు జిలానీలతో టిడిపి పార్టీ హోరేతుందని అందరూ విశ్వసించారు అయితే జోష్ మీద ఉన్న టిడిపి పార్టీ కూటమిలో భాగంగా బద్వేలు స్థానాన్ని బిజెపికి ఇవ్వవలసి రావడంతో జంపు జిలానీలు అంతా వేచి చూద్దామని ధోరణిలో పార్టీ మరదలుచుకున్న నాయకులు ఆగిపోయారు కూటమి పరిస్థితి ఎలా ఉంటుందో బిజెపి తరఫున అభ్యర్థిగా బరిలో నిలిచిన రోషన్నకు తమ సొంత పార్టీ అయిన టిడిపి ఏ మేరకు సహకరిస్తుందో తెలియని స్థితిలో తటస్థంగా ఉండిపోయారు రాజకీయ మార్పు ఏదైనా సమర్థవంతంగా ఎదుర్కొంటామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ రెడ్డి టిడిపి అభ్యర్థి అయిన బొజ్జ రోషన్నను బిజెపిలోకి పంపి వెనక నుండి సారథ్యం వహించే కొత్త ఎత్తుగడను తెరలేపారు. బరిలో కూటమి అభ్యర్థి గెలిచిన మైనార్టీలు ఎవరు బహిరంగంగా వైసీపీకి మద్దతు ఇవ్వకపోవడం ప్రధానంగా గమనించవలసిన అంశం బొజ్జ రోషన్న గెలుపు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యువనేత రితేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ లు తామే ఎన్నికల బరిలో నిలిచినంత పట్టుదలతో గ్రామ గ్రామాన టిడిపి శ్రేణులను కూటమి వైపు ఆకర్షితులను చేయడంతో పాటు కూటమిలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న బలిజ కులస్తులను తమ వెంట నడిచేలా చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవడం మరో గమనించదగ్గ అంశం. నిశితంగా పరిశీలిస్తే గ్రామస్థాయిలో నెలకొని ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు పోరుమామిళ్ల బద్వేలు వంటి పట్టణాలలో ఉన్న మైనార్టీ ఓట్లు రాజకీయ తృతీయ శక్తిగా చెప్పబడే బలిజ సామాజిక వర్గపు ఓట్లు సమిష్టిగా కూటమి వైపు నడిస్తే నియోజకవర్గ రాజకీయాలలో తమ పట్టును నిలుపుకోవచ్చని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీని రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో మరింతగా బలోపేతం చేయవచ్చని టిడిపి సీనియర్ నేతల అభిప్రాయం ఏదిఏమైనా అపర రాజకీయ చానిక్యునిగా పేరుపొందిన దివంగత నేత మంత్రి వీరారెడ్డి రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న యువ నేత రితేష్ రెడ్డి కూటమి గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ తన రాజకీయ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునుటకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాడని టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు ముక్తకంఠంతో అంటున్నారు ఇదే కొనసాగితే నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న గెలుపు"నల్లేరు పై బండి" నడకనే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# జగనన్న ప్రభుత్వానికి అండగా నిలుద్దాం వైఎస్ అవినాష్ రెడ్డి



బద్వేలు రూరల్, మేజర్ న్యూస్: సంక్షేమం అభివృద్ధి రెండింటినీ అమలు జరుపుతున్న జగనన్నకు అండగా నిలబడదామని కడప పార్లమెంట్ వైసిపి అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ జెడ్పీటీసీ బీరం శశిధర్ రెడ్డి తన సోదరులతో కలిసి శనివారం మండల పరిధిలోని వెంకటశెట్టిపల్లిలో అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధల సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో బద్వేలు నియోజకవర్గంలో సుమారు 19వందల కోట్లను సంక్షేమానికి వెచ్చించడం జరిగిందన్నారు. అలాగే సుమారు 14 వందల కోట్ల రూపాయలతొ నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించడమైందన్నారు. ఇందులో భాగంగానే సుమారు 7వందల కోట్లతో తెలుగుగంగ కాలువలను ఆధునీకరించ ామన్నారు. ఏనాడు బ్రహ్మంసాగర్లో 5టీఎంసీలకు మించి నీటిని నిలువఉంచిన దాఖలాలు లేవని, అలాంటిది జగనన్న పాలనలో మూడు సార్లు బ్రహ్మంసాగర్లో పూర్తి సామర్థ్యంతో నీటిని నిలువవుంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, వంకెల పొలిరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి, బోడపాడు రామసుబ్బారెడ్డి, మల్లేశ్వరరెడ్డి,నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పెద్దఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు దౌర్జన్యాలకు భయపడేది లేదు

## ఆత్మీయ సమావేశంలో రాంప్రసాద్ రెడ్డి



సంబేపల్లి, మేజర్న్యూస్:రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి శెట్టిపల్లి గ్రామం అడవి కమ్మపల్లెలో శనివారం జననిరాజనాలు పలికారు. స్థానిక మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, నాగేశ్వర్ నాయుడు మాజీ డిసిసిబి డైరెక్టర్ మల్లు విష్ణువర్ధన్ రెడ్డి, అర్చన విద్యాసంస్థల అధినేత మదన్ మోహన్ రెడ్డి తో కలిసి శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన ప్రభాకర్ నాయుడు, జనార్ధన నాయుడు, వెంకటేశ్వర నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, ఆనంద్ నాయుడు, అంజి లురాంప్రసాద్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సందర్భంగా యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ఎమ్మెల్యేగా శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల్లో రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిలను ఓట్లు వేసి గెలిపించమనడం తప్ప తన మొహం చూసి ఓటేయమని అడిగిన దాఖలాలు లేవన్నారు . అధికారంలోకి వచ్చి దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడా లేదన్నారు. అక్రమ కేసులకు దౌర్జన్యాలకు భయపడేది లేదన్నారు.

# అట్టహాసంగా షాజహాన్ బాషా నామినేషన్ కార్యక్రమం





మదనపల్లె,మేజర్ న్యూస్: మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా నామినేషన్ కార్యక్రమం శుక్రవారం అట్టహాసంగా జరిగింది.ముందుగా జామియా మసీదు, మస్తాన్ వలి బాబా దర్గా,సాయిబాబా ఆలయాలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయం నుండి మూడు పార్టీల శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా తరలివెళ్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు.అనంతరం చిత్తూరు బస్టాండు కూడలిలో నాయకులు,కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తన నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ఉమ్మడి పార్టీల నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని,ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల అభ్యర్థులకు అఖండ మెజార్టీని కట్టబెట్టేందుకు సమాయత్తమయ్యారని స్పష్టం చేశారు.నామినేషన్ కార్యక్రమానికి ఇంతమంది తరలిరావడం శుభసూచకమని,ఇది తన గెలుపునకు సంకేతమన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ రామాంజనేయులు,నాదెండ్ల విద్యాసాగర్,జంగాల శివరాం రాయల్,నవీన్ చౌదరి, బాలుస్వామి,కొడవలి శివప్రసాద్,నాగూర్ వలి,షంషీర్,బెల్లె రెడ్డిప్రసాద్, ముసలికుంట నాగయ్య,పట్టణ ఉపాధ్యక్షులు యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం, చెంద్రాయుడు, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి), జీవి నాయుడు,సంగం హరి,నాదెళ్ల శివన్న,బాలమాలి శేఖర్, హోటల్ శంకర, ప్రభాకర్, ఇంతియాజ్, వేమయ్య, గిరీష్ కుమార్, హసీనా, నాగమణిలు పాల్గొన్నారు.

# టికెట్ కోసం ప్రయత్నిస్తా

## పార్టీ వీడే ప్రసక్తే లేదు : బత్యాల



రాజంపేట, మేజర్ న్యూస్ : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నుంచి పిలుపు వచ్చిందని, ఆయన్ను కలిసి తనకు జరిగిన నష్టము కార్యకర్తలకు జరిగిన కష్టాన్ని వివరించి రాజంపేట అసెంబ్లీ టికెట్ దక్కే విధంగా ప్రయత్నం చేస్తానే తప్ప పార్టీ వీడే ప్రసక్తి లేదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల్రాయుడు తెలిపారు. శనివారం పద్యాల భవన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను పార్టీ మారుతున్నట్లు వచ్చిన ఆరోపణలన్నీ వదంతులేనని తెలిపారు. 2019 ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయినా, రాజంపేట నియోజకవర్గాన్ని గాని, కార్యకర్తలను గానీ వీడకుండా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, గత నెల 24న కుప్పంలో చంద్రబాబును కలిసినప్పుడు రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి తానేనని, వెళ్లి గెలుచుకు రావాల్సిందిగా చంద్రబాబు సూచించినట్లు తెలిపారు. అయితే వారం రోజులు తిరగకముందే తనకు రావలసిన ఎమ్మెల్యే టికెట్ రాయచోటికి కేటాయించడం తనను బాధించిందని అన్నారు. తెలుగుదేశం పార్టీని వీడే సమయంలో మేడా మల్లిఖార్జున రెడ్డి టిడిపిని గంజాయి వనంతో పోల్చాడని, నేడు ఈ గంజాయి వనానికి తులసి మొక్కలు వలసలు వస్తున్నాయని, అవి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను తినేసే ప్రమాదం లేకపోలేదని తెలిపారు. తాను ఎప్పటికీ టీడీపీలోనే కొనసాగుతానని, తన వద్ద ఇమడలేక ఇతర నాయకుల వద్దకు వెళ్లే వారిని తాను ఆపనని, అలాగే వారికి తన నుంచి ఎటువంటి భరోసా కూడా ఉండదని తెలియజేశారు. చంద్రబాబుతో సమావేశం అనంతరం తన భవిష్యత్తు కార్యాచరణ కార్యకర్తలతోనూ, పాత్రికేయులతోనూ పంచుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతో ఆదుకోవాలి

### బిసిఎల్ డిఎస్ ప్రెసిడెంట్ సిహెచ్ విజయబాబు



కడప రూరల్ మేజర్‌న్యూస్: గత శుక్రవారం రాత్రి వై.ఎస్.ఆర్ ఆడిటోరియంలో జరిగిన వివాహంలో మిగిలిన ఆహారాన్ని బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ లిటరసీ డెవలప్మెంట్ సొసైటీ (బిసి ఎల్‌డిఎస్) ప్రెసిడెంట్ సి హెచ్ విజయబాబు సేకరించి అర్ధరాత్రి సుమారు11:45 నుండి 1:25 వరకు రిమ్స్ హాస్పిటల్‌లోని రోగులకు చెందిన వారి బంధువులు సహాయకులకు ఆహారాన్ని పంపిణీ చేశారు. ఆ సమయంలో కూడా పేషెంట్ల సహాయకులు సుమారు 325 మంది భోజనం చేయటం జరిగిందని ఆయన అన్నారు. ఆ సమయంలో ఎంతో ఆకలితో ఉన్న పేషంట్ సహాయకులు క్యూ పద్ధతి పాటించి క్రమశిక్షణతో భోజనం చేశారు. కలర్ రైస్, తెల్ల అన్నం, చపాతీలు, పాయసం, పప్పు, రసం, పెరుగు చట్నీ, పుట్టగొడుగుల కూర పంపిణి చేశారు ఇందులో గర్భిణీ స్త్రీలు, చిన్న బిడ్డలు, వృద్ధులు వున్నారు. మిగిలిన ఆహారాన్ని పడవేయకుండా తమకు తెలిపితే తాము తమ స్వంత వాహనం లో ఆకలితో వున్నవారికి అందచేయటం జరుగుతుందని విజయ బాబు తెలిపారు నగరంలో ఎక్కడైనా ఫంక్షన్‌లు, వివాహాలు జరిగినప్పుడు మిగిలిన ఆహారం కోసం ఈ ఫోన్ నెంబర్ 9550115618 చేస్తే తీసుకుని వెళ్తామని చెప్పారు.

## వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించండి శిశు మరణాలు నివారించండి

### డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్



బద్వేలు మేజర్‌న్యూస్: శనివారం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధి, సురేందర్ నగర్, గాంధీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను అకస్మాత్తుగా సందర్శించి పట్టణ ఆరోగ్య కేంద్రంలో అమలు చేయు జాతీయ కార్యక్రమాలపై సమీక్షించారు. జాతీయ సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పైన పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వరకు సరైన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి శిశు మరణాల రేటును తగ్గించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని, అదేవిధంగా సమాజంలో క్షయ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి ఎక్కువగా వ్యాప్తి చెందుతూ కావున ప్రతి అడల్ట్ బి.సి.జి వ్యాక్సిన్ కొరకు నూరు శాతం సర్వే చేసి పెద్ద వారందరికీ కూడా క్షయ వ్యాధి రాకుండా బీసీజీ టీకా ఇప్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది పిఎం ఈవై మరియు వడ దెబ్బ గురించి, సీజనల్ వ్యాధుల పైన గురించి సమీక్షించడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ చంద్ర,డాక్టర్ శ్రీనివాసులు జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మున్నిరెడ్డి,బి.వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ వి. శివరాంరెడ్డి హెల్త్ సూపర్వైజర్ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఏఎన్‌ఎంస్, ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

## 24 న నమూనా పాలిసెట్ పరీక్ష

జమ్మలమడుగు మేజర్ న్యూస్ : ఈ నెల 24 న స్థానిక పి.ఆర్ బాయ్స్ హైస్కూల్ నందు జరిగే నమూనా పాలిసెట్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె. సురేంద్రనాథ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు ఆలోచించి పిల్లలతో రాయించాలని కోరారు. నేరుగా వెళ్లి పరీక్ష రాసే దానికంటే ముందు ఎలా ఉంటుందో తెలుసుకొనుటకు ఈ నమూనా పరీక్ష ఉపయోగపడుతుందన్నారు. ఈ పరీక్ష యందు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ రాంక్స్ పొందినవారికి రోటరీ క్లబ్ వారి సహకారంతో 5 వేలు, 3 వేలు, 2వేలు రూపాయల బహుమతిగా ఇవ్వబడుతుందన్నారు. ఈ పరీక్షా వ్రాసేవారు ఈ నెల 22 వ తేదీ సాయంత్రం 3.00 గంటలలోగా ఈ క్రింది వెబ్‌సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలన్నారు. పరీక్షకు హాజయ్యేందుకు వచ్చే విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా పాలిసెట్ 2024 హాల్ టికెట్, బాల్ పాయింట్ పెన్, పెన్సిల్, ఎరేజర్, ఎగ్జామ్ పాడ్ తీసుకొని ఉదయం 9.30గంటలకు ఎగ్జామ్ సెంటర్ కు రావాలన్నారు.ఇతర వివరాలకు 9441104764, 9490584458,వ 949140 7363 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## డిప్యూటీ సిఎం అంజద్ భాషకు మాజీ సైనికుల సంఘీభావం



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: డిప్యూటీ సీఎం యస్ బి అంజద్ భాష ఎన్నికల్లో ఘన విజయం సాధించలని కోరుతూ మాజీ సైనిక పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జెడ్ పిలిప్స్ ఆధ్వర్యంలో అసోసియేషన్ నాయకులు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఫిలిప్స్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించి అధికారం లోకి వచ్చిన వెంటనే మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే తమకు ఇంటి స్థలాలు, జిల్లా పెన్షనర్స్ అసోసి యేషన్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన అంజద్ భాష వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్య మంత్రి దృష్టికి మాజీ సైనికుల సమస్యలను తీసుకెళ్ళి పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఓ వినతి పత్రాన్ని డిప్యూటీ సీఎం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పి.రాజశేఖర్, ఐజయ్య, సైమన్, కృష్ణయ్య, చంద్రాయుడు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు నేర్చుకో భవిత మార్చుకో ఉపాధ్యాయుడు శ్రీనివాసులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం టేకూరుపేట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పాఠశాల ఉపాధ్యాయులు తుపాకుల శ్రీనివాసులు గత 27 సంవత్సరములుగా కొనసాగిస్తున్న పొదుపు ఉద్యమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణయ్య , కరీముల్ల, మహబూబ్ బాషా మరియు ఉపాధ్యాయుల సహకారంతో అక్టోబర్ 30 ప్రపంచ పొదుపు దినోత్సవం సందర్భంగా ప్రవేశ పెట్టడం జరిగింది. అక్టోబర్ 30 నుండి ఏప్రిల్ 20 వరకు 10 మంది విద్యార్థులు పొదుపు విజేతలుగా నిలిచారు. ఈ విధంగా పాఠశాలలోని దాదాపు 50 మంది విద్యార్థులు పొదుపును అలవాటు చేసుకున్నారు. సుమారు 20వేల రూపాయల పైబడి పొదుపు చేయడం జరిగిందని చిన్న వయసులోనే డబ్బును దుర్వినియోగం చేయకుండా పొదుపును అలవాటు చేసుకుని మంచి భవిష్యత్తును పొందాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణయ్య చిన్నారులకు పిలుపునిచ్చారు. ఈ టాప్ టెన్ పొదుపు విజేతలను ప్రోత్సహిస్తూ ప్రధానోపాధ్యాయులు బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ ప్రసాద్, మహబూబ్ బాషా, రామచంద్రారెడ్డి గఫార్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎనిమిదో వార్డులో రాజేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం

జమ్మలమడుగు మేజర్‌న్యూస్: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన చదిపిరాళ్ళ రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అన్న భూపేష్ రెడ్డిని కడప పార్లమెంట్ అభ్యర్థిగా, కమలం గుర్తుకు ఓటు వేసి పెదనాన్న ఆదినారాయణ రెడ్డిని జమ్మలమడుగు ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 8వ వార్డులో రాజేశ్వర్ రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహించారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు ఎమ్మెల్యేగా మా పెదనాన్న ఆదినారాయణ రెడ్డిని కడప ఎంపీ అభ్యర్థిగా మా అన్న భూపేష్ రెడ్డిని ప్రతి ఒక్కరూ కమలం గుర్తుకు సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ఉందని ఆయన తెలిపారు. దేవగుడి కుటుంబం అంటేనే అభివృద్ధికి మారుపేరని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక వైకాపా ప్రభుత్వాన్ని గద్దెదించాలి

### టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని గద్దెదించాలని టిడిపి వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అలవలపాడు గ్రామంలో ఆయన కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత ఆధ్వర్యంలో రూపొందిన కూటమి ఎన్నికల మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల పాలనలో వైకాపా కరెంట్, ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాలు వేసిందన్నారు. ఒక వైపు సంక్షేమం అంటూ మరోవైపు వివిధ పన్నుల రూపంలో వసూలు చేసిందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు హయాంలో సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేయడంతో పాటు వివిధ రంగాల్లో పురోగతి సాధించినట్లు వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో కూటమి పార్టీని ఆదరించి, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపి అభ్యర్థిగా భూపేష్ రెడ్డి నిలబడ్డారని, అఖండ మెజార్టీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వలి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, సీనియర్ నాయకులు ఎస్పీ జయరామిరెడ్డి, ఎన్ఎస్ దర్బార్, శేషారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### చదిపిరాళ్ల గోవర్ధన్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: నియోజవర్గ పరిధిలోని మైలవరం మండలం, గంగుల నారాయణపల్లె, పొన్నంపల్లె, సి.కొత్తపల్లి గ్రామంలో జమ్మలమడుగు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, కడప పార్లమెంట్ ఎన్డీఏ కూటమి ఎంపి అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి వారి తరుపున చదిపిరాళ్ల గోవర్ధన్ రెడ్డి ఆదినారాయణ రెడ్డికి కమలం గుర్తుకు, భూపేష్ సుబ్బారామిరెడ్డి సైకిల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి, వేయించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గామ ప్రజలు, మైలవరం మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శనివారం పులివెందుల అగ్నిమాపక కేంద్రంలో స్కూల్ విద్యార్థులకు అగ్నిమాపక శాఖలో ఉపయోగించే పరికరాలు వస్తువులను అవి పని చేసే తీరును వివరించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జరిగిన తర్వాత తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు వేసవికాలంలో బావులు దగ్గరికి, చెరువుల దగ్గరికి, నీటి కుంటల దగ్గరికి, కాలువల దగ్గరికి ఈతకు వెళ్లేటప్పుడు పెద్దవారి సమక్షంలో మాత్రమే వెళ్ళవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండలం కుమ్మర కొట్టాల గ్రామం జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన ఉచిత మంచి నీటి చలివేంద్రం వద్ద నాగులారపు ఖాదరయ్య శిరీష కుమార్తె ఆదిలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని రహదారి వెంట వెళ్ళు బాటసారులకు, వాహన దారులకు, వ్యవసాయ, దినసరి కూలీలకు 200 లీటర్ల చల్లటి మజ్జిగ సుమారు 800 మంది కి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాగ్గాడం శివశంకర్, కల్లూరు మదన్‌మోహన్ రెడ్డి, పోట్లదుర్తి కృష్ణ, దారపు నేని మదన్ మోహన్, నాగులారపు పవన్ కళ్యాణ్, సాయి కార్తీక్ పాల్గొన్నారు.

# చంద్రబాబు జన్మదిన వేడుకలు



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్ 21: తంబళ్లపల్లి నియోజకవర్గం కురబలకోట మండలం అంగళ్లు టిడిపి కార్యాలయంలో శనివారం తంబళపల్లి నియో జకవర్గం యన్డియే కూటమి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా నియోజకవర్గం నాయకులు కార్య కర్త ల తో కలిసి 75 కేజీల కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జయ చంద్ర రెడ్డి మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులో కూడా యువ కుడిలా రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న ఆయనకు ఆ భగవం తుడు ఆయురా రోగ్యాలు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి పర్విన్‌తాజ్, నియోజక వర్గం ప్రచార సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, టిడిపి నాయకులు మంత్రి గిరిధర్ రెడ్డి, మండల కన్వీనర్ వైజి సురేంద్ర, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సూరి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి సురేంద్ర యాదవ్, దాదంవారిపల్లి సర్పంచ్ పిఆర్ వెంకటరమణారెడ్డి, బి కొత్తకోట మండలం కన్వీనర్ నారా యణ స్వామి రెడ్డి, తంబళ్ళపల్లె మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, బీసీ సెల్ అధ్య క్షులు చావిడి కిట్టన్న, రాజంపేట పార్లమెంటరి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మోహన్‌రెడ్డి, రంగప్ప, తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి, ఆంజనేయ రెడ్డి, విశ్వ నాథ రెడ్డి, వెంకట శివ, అయూబ్ , రాజారెడ్డి, సర్పంచ్ సురేంద్ర, నాయి బ్రాహ్మణ సంఘం ప్రభాకర, యువజన నాయకలు హేమంత్, శివారెడ్డి పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు భరోసా కల్పించే నాయకుడు చంద్రబాబు



ఖాజీపేట మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పించే నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని ఖాజీపేట తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. చంద్ర బాబు నాయుడి 74 వ సంవత్సరం జన్మ దిన వేడుకలు శనివారం ఖాజీపేట టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వ హించారు. టిడిపి మాజీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి సిద్ధారం ఖదిరుల్లా మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖాజీపేట మండల టిడిపి సమన్వయకర్త పుట్టా వెంకటస్వామి యాదవ్ పాల్గొని కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, మండల సమన్వయకర్త పుట్టా వెంకటస్వామి, హర్షత్, క్లస్టర్ ఇంచార్జ్ వీరయ్య, జాఫర్, రమేష్ నాయుడు, గౌస్ లాజం, సునీల్ పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ భ్రమరాంబిక ఏసుదాసు వైసీపీలో చేరిక



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సమక్షంలో 7 వార్డు గుర్రం లావణ్య,ప్రకాష్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ భ్రమరాంబిక ఏసు దాసు టిడిపి నుండి శనివారం వైసీపీలో చేరారు. మున్సి పల్ పరిధిలోని ఏడో వార్డుకి చెందిన యేసుదాసు గత కొన్ని నీళ్లుగా టిడిపి లింగారెడ్డి వర్గంలో కొనసాగారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలకు ప్రొద్దుటూరు నియో జకవర్గంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీలో చేరినట్లు తెలిపారు రాచమల్లు మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా టిడిపిలో కొనసాగుతున్న ఏసుదాసు వైసీపీలో చేరడం సంతోషకరమన్నారు. కార్యక్రమం లో వైసిపి నాయకులు పోరెడ్డి నరసింహా రెడ్డి కౌన్సిలర్ గుర్రం లావణ్య రవి ప్రకాష్ పాల్గొన్నారు.

# ఎన్నికల విధులపై అవగాహన కార్యక్రమం



ముద్దనూరు మేజర్ న్యూస్ ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని డి.యస్.పి యస్వంత్ అన్నారు. శనివారం వెంకటేశ్వర డిగ్రీ కాలేజి నందు ఎన్నికల విధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడం లో యన్.సి.సి. - యన్.యస్.యస్. పాత్ర ముఖ్యమని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన విధానాలు, నియమాలపై పొలిటి కల్ పార్టీలకు, మీడియా ప్రతినిధులకు కూడా స్పష్టత ఉండాలనే ఉద్దేశంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో సి.ఐ దస్తగిరి , అమర్ పాల్గొన్నారు.

# లెక్చరర్ వరికుంట్ల అశోక్ కుమార్ మృతి



కాశి నాయన మేజర్ న్యూస్: తిరుపతి పట్టణం లోని నారాయణ కళాశాలలో లెక్చరర్ గా పని చేస్తున్నా కాశి నాయన మండలం వరికుంట్ల గ్రామానికి చెందిన వరికుంట్ల అశోక్ కుమార్ (24) గత వారం క్రితం కొంత అనారోగ్యం వల్ల సిమ్స్, రుయా హాస్పిటల్ నందు జాయిన్ చేయడం జరిగింది. శనివారం ఒకటిన్నర గంటకు అశోక్ మరణించడం జరిగిందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామమైన కాశినాయన మండలం వరికుంట్ల గ్రామానికి తీసుకొని వస్తున్న విషయం తెలిసింది. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఖరీఫ్ సాగుపై శిక్షణ



గోపవరం మేజర్ న్యూస్: రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి వారికి ఉత్తమ సేవలు అందించాలని ఏడిఏ మర్రి పాటి నాగరాజ అన్నారు. బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల గ్రామ మండల వ్యవసాయ అధికారులకు ఖరీఫ్ సాగు పై శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ సీజన్ సంబంధించి అన్ని వివరాలను ఆయా గ్రామ రైతుల వద్ద నుంచి అధికారులు సేకరించాలన్నారు. విత్తనాలు ఎరువులు సంబందించి వివరాలు సేకరించాలన్నారు. అంతే కాకుండా చౌడు నేలలు ఉన్న భూములలో మట్టి పరీక్ష నమూనాలు కచ్చితంగా నిర్వహించాలన్నారు. అలాగే నీటి పరీక్ష నమూనాలు కూడా సేకరించి భూసార పరీక్ష కేంద్రానికి పంపాలని తెలిపారు.రైతు భరోసా మ్యాగజైన్ లో వచ్చిన వివిధ రకాల పంటలు వాటిలో వచ్చే తెగుళ్ళ, పురుగులు వాటి యొక్క నివారణ చర్యలు గురించి వివరించారు. గ్రామ వ్యవసాయ అధికారులతో పలు అంశాలపై చర్చ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల మరియు గ్రామాల వ్యవసాయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న నిస్సార్ అహ్మద్

రామసముద్రం మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ రెండో రోజు రామసముద్రం మండలంలోని పెద్దకూర పల్లి పంచాయతీ, తిరుమల రెడ్డి పల్లి పెద్దకూరపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగాకొనసాగించారు. ప్రచారంలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే నిస్సార్ అహ్మద్ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మరియు నిస్సార్ అహ్మద్ కి తమ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని 2వ సారీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని గడప గడపకు తిరిగి ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల ఎంపీపీ కుసుమ కుమారి, మండల కన్వీనర్ నందకిషోర్ రెడ్డి, జడ్పిటిసి సిహెచ్ రామచంద్ర రెడ్డి, స్థానిక సర్పంచ్ రెడ్డప్ప నాయుడు, రామసముద్రం సచివాలయం కన్వీనర్ భాస్కర్ , సర్దార్ భాష, దొరబాబు, హరి, ఎంపీటీసీ రెడ్డప్ప జేబీ భాష, గణేష్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దడమే లక్ష్యం

## కమిషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్

కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: నగర పాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్ లో భాగంగా శనివారం 2,3, 4 వ డివిజన్లు కు సంబంధించి ఆర్ కే నగర్, తిలక్ నగర్, ఆచార్యుల కాలనీ, దండోరా కాలనీ, అంబేద్కర్ కాలనీ ప్రాంతాలను సానిటేషన్ విభాగ అధికారులు, నగరపాలక సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆర్ కే నగర్ నందు మెయిన్ రోడ్డు స్లీపింగ్ పరిశీలించిన కమిషనర్ పారిశుద్ధ కార్మికులతో మాట్లాడారు వారి క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ప్రతినెల జీతాలు సరైన సమయానికి అందుతున్నాయా లేదా అని అడిగారు శానిటేషన్ సెక్రటరీ తో మాట్లాడుతూ యూనిఫామ్ ఐడి కార్డు తప్పనిసరిగా ధరించాలని సూచించారు.ప్రతి కమర్షియల్ బిల్డింగ్ ఫంక్షన్ హాల్ అపార్ట్మెంట్స్ హౌస్ హెూల్డ్స్ తప్పనిసరిగా సోక్ పిట్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సానిటేషన్ విభాగా అధికారులకు చెప్పారు. గార్బజ్ పాయింట్స్ లేకుండా తొలగించాలని ఖాళీ స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని శానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. క్లాప్ వాహనాల యాప్ ను పరిశీలించి ప్రతి ఒక్క ట్రిప్పు ఖచ్చితంగా మానిటర్ చేసుకోవాలని మొదటి ట్రిప్ నందు సిగరిగేషన్ చేయించాలని అదేవిధంగా డోర్ టు డోర్ 100% గార్బేజ్ కలెక్షన్ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. లోడర్స్, డ్రైవర్స్ 100శాతం వారి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని సానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. శానిటేషన్ సెక్రటరీలతో సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రతి రోజు రూట్ మ్యాప్ ప్రకారం డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆయా ప్రాంతాలలో పందుల బెడద ఎక్కువగా ఉందని అక్కడ ప్రజలు కమిషనర్‌కు విన్నవించగా పందులను తరలించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నీటి సమస్యలను గురించి ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా ప్రతి ప్రాంతానికి నీరు అందే విధంగా చర్యలు చేపడతామని అందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్టు తెలియజేశారు. తిలక్ నగర్ ప్రజలు రోడ్లు కాలువలు అవసరమని కమిషనర్ ను కోరగా త్వరలోనే రోడ్లు కాలువలు ఏర్పాటు చేసి స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దుతామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు



మదనపల్లె మేజర్ న్యూస్ :మదనపల్లి కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి తరపున నామినేషన్ దాఖల యింది. శనివారం సబ్ కలెక్టరేట్ నామినేషన్ కేంద్రంలో ఆర్ఓ హరిప్రసాద్‌కు మల్లెల పవన్ కుమార్ రెడ్డి బదులు అతని అన్న కొడుకు మల్లెల నరేంద్ర రెడ్డి నామినేషన్ వేశారు. నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి తరపున ఒక సెట్ నామినేషన్ వేసామన్నారు. సోమవారం కాంగ్రెస్ కార్యకర్తలతో పవన్ కుమార్ రెడ్డి నామినేషన్ వేస్తారని తెలిపారు.

# సేవలకు నిలువెత్తు రూపం వెలుగు ఉదయ మోహన్ రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ, అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలోని వృద్ధాశ్రమం నందు ది మాన్ కైండ్ ఫార్మా రీజనల్ మేనేజర్ కే.రమేష్ బాబు,డిస్ట్రిక్ట్ మేనేజర్ షేక్ గౌస్ ఆజమ్,మెడికల్ రెప్రజెంటేటివ్ కే.మహమ్మద్ మరియు మదనపల్లెలోని మోడ్రన్ ఎమర్జెన్సీ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ షేక్ రెడ్డి బాషాలు వెలుగు ప్రత్యేక పాఠశాలకు విచ్చేశారు. వారిని వెలుగు సిబ్బంది, వృద్దులు పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ది మాన్ కైండ్ ఫార్మా దిండ్లు,బెడ్ షీట్లు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబిలిటీ ఫండ్ ద్వారా వెలుగు వృద్ధాశ్రమంలోని వృద్దులకు వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మరియు కార్డియాలజిస్ట్ డాక్టర్ షేక్ రెడ్డి బాషా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ రెడ్డి బాషా మాట్లాడుతూ వృద్దులకు నిరంతరం నిస్వార్ధ సేవలను అందిస్తున్న వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి కన్వీనర్ భాగ్యలక్ష్మీని అభినందించారు. ఎలాంటి అత్యవసరమైన పరిస్థితుల లోనైనా తనవంతు బాధ్యతని నిర్వర్తిస్తానని తెలిపారు. రమేష్ బాబు మాట్లాడుతూ వృద్ధుల కోసం సమయాన్ని కేటాయించి నందుకు కార్డియాల జిస్ట్ డాక్టర్ షేక్ రెడ్డిబాషాకి కృతజ్ఞతలు తెలిపారు. వెలుగు సిబ్బంది అందరూ కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టిన దాతలను శాలువాతో సత్కరించి జ్ఞాపిలను అందజేశారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ లీనా కుమారి, సోషల్ వర్కర్ యం.గీత, సిబ్బంది వృద్దులు పాల్గొన్నారు.

# ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైసీపీ పార్టీని గెలిపించండి

## మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పేద ప్రజల సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ఐదేళ్లు పరిపాలన కొనసాగించి మళ్లీ రాబోయే ఎన్నికల్లో మీ ఆశీస్సుల కొరకు వైకాపా ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అభివృద్ధి సంక్షేమ సారధి అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఎంపీ అవినాష్ రెడ్డిని ఆశీర్వదించి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి కోరారు. శనివారం పులివెందుల పట్టణంలోని శ్రీకృష్ణదేవ రాయ బలిజ సంఘం వద్ద నుండి ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. బలిజ సంఘం, గర్ల్స్ హైస్కూల్, బంగారు అంగళ్ళ వీధుల గుండా మెయిన్ రోడ్డు వరకు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వైసీపీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని పథకాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ప్రతి ఒక్కరూ తప్పక ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కడప పార్లమెంట్ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురు ప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, కోడి రమణ, మురళి, ఖాదర్ బాషా, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం.. రాష్ట్రాన్ని కాపాడుదాం..

## టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం



సిద్ధవటం, మేజర్ న్యూస్: టిడిపికి ఓటు వేద్దాం రాష్ట్రాన్ని కాపాడుకుందాం రాజంపేట తెలుగుదేశం అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రజలను కోరారు. శనివారం సిద్ధవటం మండలంలోని మాచుపల్లి , ఉక్కుకాయపల్లె , నేకనాపురం, పాలకొండ్రాయినిపల్లె , ఆకురోపల్లె, వడ్డీ వారి పల్లె గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ మీ అమూల్యమైన ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వృద్ధులకు 4000 పింఛను వికలాంగులకు 6000 రూపాయలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్ర భవిష్యత్తు కాపాడాలంటే చంద్రబాబు నాయుడు కే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం రాష్ట్రాన్ని కాపాడుదాం సంక్షేమం అభివృద్ధి కూటమితోనే సాధ్యమని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని, గడిచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి చెందలేదని వారన్నారు. జనసేన నాయకులు అతిగారి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో రావణకాష్టం ఏర్పడిందని రావణ కష్టాన్ని పారదోలాలంటే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసిపి గెలుపు చాలా కీలకం

## తిరిగి అధికారం రాగానే మంచి అవకాశాలు బాబుల్ రెడ్డికి పెద్దిరెడ్డి బుజ్జగింపులు



పుల్లంపేట, మేజర్ న్యూస్: నిన్నటి నుండి పుల్లంపేట మండల వైసీపీలో కొనసాగుతున్న హైడ్రామాకు తెరపడింది. పార్టీకి రాజీనామా చేస్తానని చెప్పిన పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డితో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చర్చలు జరిపి బుజ్జగించడంతో సమస్య పరిష్కారమైంది. శనివారం బాబుల్ రెడ్డి సొంత గ్రామమైన అనంతసముద్రంకు వచ్చిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బాబుల్ రెడ్డితో మంతనాలు జరిపి పలు విషయాలపై చర్చించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పార్టీకి కష్టపడిన వారికి తిరిగి అధికారంలోకి రాగానే మంచి అవకాశాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. పార్టీ లో చిన్నచిన్న విభేదాలు సర్వసాధారణమని, రైల్వే కోడూరు నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పెద్దిరెడ్డి బాబుల్‌రెడ్డికి సూచించారు. మంత్రితోపాటు ఎమ్మెల్యే, కొల్లం గంగిరెడ్డి, ఇతర నాయకులు కూడా బాబుల్ రెడ్డి దగ్గరకు వెళ్లి నచ్చ చెప్పడంతో వైసీపీలో సమస్య పరిష్కారమైనట్లు కనిపిస్తుంది. ఆదివారం నుండి నియోజకవర్గంలో జరిగే ప్రచార కార్యక్రమాలలో ముద్దా బాబుల్ రెడ్డి పాల్గొన్నట్లు పార్టీ శ్రేణులు తెలియజేస్తున్నాయి.

# రిమాండ్ ఖైదీ మొగిలప్ప మృతికి కారణమైన సబ్‌ఇన్‌స్పెక్టర్‌ని సస్పెండ్ చేయాలి

## పీలేరు మాలమహానాడు డిమాండ్



పీలేరు, మేజర్‌న్యూస్:అన్నమయ్య జిల్లాపీలేరు మండల మాలమహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మదనపల్లి సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మొగిలప్ప మృతికి కారణమైన ఎస్.ఐ, శ్రీనివాసులు,పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ను, జైల్ సూపరింటెండెంట్ రామకృష్ణ యాదవ్ ను, వెంటనే సస్పెండ్ చేయాలని శనివారం మండల అధ్యక్షులు గుండ్లూరు రవీంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదిన ఉమ్మడి చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం ముత్తుకూరు పంచాయతీ ఎస్సీ కాలనీ చెందిన మొగిలప్పను పెద్ద పంజాణి పోలీసులు మద్యం అమ్ముతున్నాడని అనుమానించి తీవ్రంగా గాయపరచి,అక్రమంగా కేసు నమోదు చేసి వైద్యపరీక్షలు చేసి మదనపల్లి సబ్ జైల్ కు రిమాండ్ ఖైదీగా పంపారు ఐతే అవిటి వాడైనా మొగిలప్పపై తప్పుడు కేసు బానాయించిన పెద్దపంజాణి పోలీసులు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించి రిమాండ్ కు పంపడంపై పెద్దపంజాణి పోలీసులు మరియు అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు గతంలో కూడా పెద్దపంజాణి ఎస్.ఐ, శ్రీనివాసులు ఎస్సీ మహిళపై తప్పుడు కేసు నమోదు చేసి రాత్రి వేళ పోలీసుస్టేషన్ లో ఉంచి ఆమెను మానసికంగా ఇబ్బందులకు గురించేసారని స్థానికంగా ప్రజల పట్ల, పేదల పట్ల, ఎస్.ఐ, శ్రీనివాసులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు మొగిలప్ప లాకప్ మృతికి కారణమైన ఎస్.ఐ, శ్రీనివాసులను, ప్రభుత్వ డాక్టర్ని, జైల్ సూపరింటెండెంట్ రామకృష్ణ యాదవ్ లను వెంటనే సస్పెండ్ చేసి మేజిస్టీరియల్ విచారణ చేయాలనీ ప్రభుత్వం మొగిలప్ప కుటుంబానికి 25లక్షలు ఎక్సగ్రేషియా ప్రకటించాలని అన్ని విధాలుగా ఆదుకోవాలని బాధితులకు న్యాయం జరగాలని లేనియడల పీలేరు మాలమహానాడు ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా యస్పి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగరిమడుగు సుభాష్, జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న టీడీపీ నాయకులు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో టీడీపీ నాయకులు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం పులివెందుల పట్టణంలోని నారాయణ కాలేజీ ఏరియాలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి అయిన మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తమ్ముని కుమార్తెలు డాక్టర్ మారెడ్డి సాహితీ, రెడ్డి మారెడ్డి మేఘనా రెడ్డి, తమ్ముని భార్య మారెడ్డి చందన తదితరులు ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో గురించి వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బీటెక్ రవి, ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్ రెడ్డిల సైకిల్ గుర్తుపై ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. తెలుగుదేశం పార్టీ మహిళల కోసం సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టిందని ఈ పథకాలను అమలు చేసి మహిళల అభివృద్ధికి కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, లాయర్ రామకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, కాసిం వల్లి, నాగరాజు ప్రసాద్, రమీజా, లక్ష్మీదేవి, పీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ఆన్ లైన్ పరీక్షలు



కురబలకోట, మేజర్‌న్యూస్ : మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు శనివారం విద్యార్థులకు, అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్డ్ లెర్నింగ్ (ఎన్.పీ.టీ.ఈ.ఎల్) ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరిక్షను ఈ రోజు కళాశాలలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలకు 1101 మంది నమోదు చేసుకోగా 1061 మంది హాజరయినట్లు ఆయన అన్నారు. వివిధ సబ్జెక్టులలో ఆన్లైన్ పరీక్షలను ఎన్.పీ.టీ.ఈ.ఎల్ వారు సంవత్సరానికి రెండుసార్లు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ పరీక్షలలో ఉతీర్ణులయిన విద్యార్థులకు ఆన్లైన్ సర్టిఫికెట్లను ఎన్.పీ.టీ.ఈ.ఎల్ వారు అందజేస్తారని, ప్రతి ఏటా తమ విద్యార్థులు, అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారన్నారు.

# బలపనూరులో టీడీపి ఇంటింటి ప్రచారం



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గం లోని సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామంలో టీడీపి నాయకులు ఇంటింటి ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. టీడీపి నాయకులు జయభరత్ రెడ్డి, రఘునాథరెడ్డిలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వీరిని గ్రామంలోని టీడీపి నాయకులు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. అనంతరం బలపనూరు గ్రామంలో ఇం టింటి ప్రచారాన్ని నిర్వహించి టీడీపి ముద్రించిన కరపత్రాలను ఓటర్లకు పం పిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎమ్మె ల్యేల అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిల సైకిల్ గుర్తుకు ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.